TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం ఏప్రిల్ 30,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

## నేడు మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ సభ



2

## ప్రజలను విభజించేందుకు మోదీ కుట్ర: ఒవైసీ

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

ఓటమి భయంతో ప్రజలను విభజించేందుకు ప్రధాని మోదీ భారీ కుట్ర పన్నుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారంటూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ఇటీవల మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. దేశంలో ముస్లింలు ఎప్పటికీ మెజార్టీగా ఉండరని, వారి పట్ల ఈ భయాన్ని మరెంత కాలం కొనసాగిస్తారంటూ మోదీని ప్రశ్నించారు. కేంద్ర గణాంకాల ప్రకారం ముస్లింల సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం పడుతోందని, వారే ఎక్కువగా గర్భ నిరోధక సాధనాలు వాడుతున్నారన్న విషయం చెప్పేందుకు తాను సిగ్గుపడనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పలుచోట్ల ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభల్లో అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని వ్యాఖ్యలను ఖండించారు.

## సీఎం రేవంత్‌కు నోటీసులు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఫేక్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారనే అభియోగంతో తెలంగాణ సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు మరో నలుగురు కాంగ్రెస్ నేతలకు దిల్లీ పోలీసులు సోమవారం నోటీసులు అందజేశారు. మే 1న ఉదయం 10.30 గంటలకు దిల్లీ ద్వారకా సెక్టార్‌లోని పోలీస్ ప్రత్యేక విభాగంలో విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ఛైర్మన్ మన్నె సతీశ్, కోఆర్డినేటర్ నవీన్, పీసీసీ కార్యదర్శి శివకుమార్, అధికార ప్రతినిధి ఆస్మా తస్లీంలకు దిల్లీ పోలీస్ ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌధరీ పేరుతో ఈ నోటీసులు జారీ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డికి వీటిని నీరజ్ చౌధరీ అందజేశారు. నోటీసులు అందుకున్నవారు మే 1న విచారణకు హాజరు కాకపోతే సీఆర్‌పీసీ 91/160 కింద క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వాటిలో పేర్కొన్నారు. మిగతా 2పేజీలో

## ఒక్క పింఛనుదారు మరణించినా జగన్‌దే బాధ్యత

### సీఈవోకు తెదేపా నేతల ఫిర్యాదు



**అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో**

పింఛన్ నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేయడం ద్వారా..మండుటెండలో వృద్ధులు, దివ్యాంగులను బ్యాంకుల చుట్టూ తిప్పి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెదేపా నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల ఈ సారి ఏ పింఛనుదారుడు మరణించినా దానికి సీఎం జగన్‌దే బాధ్యతని పేర్కొన్నారు. వైకాపాకు రాజకీయ లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్‌రెడ్డి ఈ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్లు అందజేయాలని, కలిగిస్తున్నా పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్‌మీనాకు తెదేపా నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, మన్నవ సుబ్బారావు, వేపాడ చిరంజీవిరావు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సోమవారం ఫిర్యాదు చేశారు.

# భాజపాపై పోరాటం చేస్తున్నందుకే నోటీసులు

# భయపడేది లేదు: రేవంత్‌రెడ్డి

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

భాజపాపై పోరాటం చేసేవారికి అమిత్‌షా నోటీసులు పంపిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులపై కర్ణాటకలోని సేడంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన స్పందించారు. "ఎన్నికల్లో గెలిచేందుకు తన ప్రత్యర్థులపై మోదీ ఇంతకాలం ఈడీ, సీబీఐలను ప్రయోగించారు. ఇప్పుడు దిల్లీ పోలీసులను వినియోగించుకుంటున్నారు. సామాజిక మాధ్యమంలో ఏదో పోస్ట్ చేశారన్న నెపంతో నాపై దిల్లీ పోలీసులను పంపారు. వారు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిని, తెలంగాణ సీఎంను అరెస్టు చేస్తామంటున్నారు. నోటీసులకు భయపడేది లేదు. న్యాయపోరాటం చేస్తాం. వారికి ప్రజలే సమాధానం చెబుతారు" అని రేవంత్ అన్నారు.కాగా, నోటీసులకు సమాధానం ఇవ్వడానికి 15 రోజుల గడువు కోరినట్లు రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భాజపా నేతలు నకిలీ వార్తలు, మార్ఫిం గ్ చేసిన వీడియోలను ప్రచారం చేస్తున్నారని.. వారిపై కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటామని హస్తం పార్టీ హెచ్చరించింది, మిగతా 2పేజీలో



# ప్రజలను నమ్మించి మోసం చేసిన మోదీ



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

ప్రజలను మోదీ నమ్మించి మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం కర్ణాటకలోని సేడం, గుర్మిట్కల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. "గత పదేళ్లలో ప్రజలకు మోదీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని చెప్పి మోసం చేశారు. 40 కోట్ల మంది పేదలతో బ్యాంకు ఖాతాలు తెరిపించిన మోదీ.. వారి ఖాతాల్లో ఒక్క పైసా కూడా వేయలేదు. భాజపాను ఓడించి, ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి. మీ కోసం కొట్లాడేవారికే ఓటువేయండి. భాజపా నేతలకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. మోదీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. కర్ణాటకలో 25 మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపించి.. మోదీని గద్దె దించడానికి సహకరించాలి. మోదీకి గుజరాత్ అండగా ఉన్నట్లే.. ఖర్గేకు కర్ణాటక అండగా నిలవాలి. కాంగ్రెస్‌లో ఓ సాధారణ కార్యకర్త కూడా ఏఐసీసీ అధ్యక్ష పదవి చేపట్టవచ్చని మల్లికార్జున ఖర్గే నిరూపించారు. ఇవి కర్ణాటక, గుజరాత్ మధ్య జరుగుతున్న ఎన్నికలు. మొన్న కర్ణాటకలో, నిన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేపు కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారంటీ హామీలను ప్రభుత్వం అమలు చేసింది.
మిగతా 2పేజీలో

# కుట్రల కూటమితో యుద్ధం

## చోడవరం, అంబాజీపేట, పొన్నూరు సభల్లో సీఎం జగన్



**అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో**

రాజమహేంద్రవరం, అనకాపల్లి: "రెండు వారాల్లో జరిగే కురుక్షేత్ర మహాసంగ్రామంలో కౌరవసైన్యం, దుష్టచతుష్టయం, చంద్రబాబు, ఆయనకు మద్దతుగా ఉన్న రెండు జాతీయపార్టీలు, దత్త పుత్రుడితో కూడిన కుట్రల కూటమితో యుద్ధం చేస్తున్నాం" అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట, అనకాపల్లి జిల్లా చోడవరం ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారసభల్లో ఆయన మాట్లాడారు. చోడవరం సభలో మాట్లాడుతూ, '2014లో చంద్రబాబు ఇప్పుడున్న కూటమిలో ముగ్గురి ఫొటోలు పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా..? హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సింది, ఏమైంది? గోవిందా.. గోవింద. దిల్లీతో రాజీపడి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ గోవిందా..గోవిందా. సింగపూర్‌ని మించిన రాజధాని అని పక్కనే అన్ని హబ్‌లతో కనిపించిన వైజాగ్‌ను వదిలేశారు.. మరి ఆ గ్రాఫిక్స్ రాజధాని ఏమైంది.. గోవిందా! ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి' అన్నారు. 'ఓటుకు రూ.2-5 వేలు ఇస్తారు.. వద్దనకండి తీసుకోండి. ఓటేసే ముందు ఆలోచించి ఎవరివల్ల మేలు జరిగిందో వారికే ఓటు వేయండి' అని సీఎం కోరారు. చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థికరణం ధర్మశ్రీ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు గొల్ల బాబూరావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.
మిగతా 2పేజీలో


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

ప్రాంతీయం
అక్షర విజేత
మంగళవారం ఏప్రిల్ 30,2024
హైదరాబాద్

## భాజపాపై పోరాటం చేస్తున్నందుకే నోటీసులు భయపడేది లేదు: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

భాజపాపై పోరాటం చేసేవారికి అమిత్‌షా నోటీసులు పంపిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులపై కర్ణాటకలోని సేడంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన స్పందించారు. "ఎన్నికల్లో గెలిచేందుకు తన ప్రత్యర్థులపై మోదీ ఇంతకాలం ఈడీ, సీబీఐలను ప్రయోగించారు. ఇప్పుడు దిల్లీ పోలీసులను వినియోగించుకుంటున్నారు. సామాజిక మాధ్యమంలో ఏదో పోస్ట్ చేశారన్న నెపంతో నాపై దిల్లీ పోలీసులను పంపారు. వారు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిని, తెలంగాణ సీఎంను అరెస్టు చేస్తామంటున్నారు. నోటీసులకు భయపడేది లేదు. న్యాయపోరాటం చేస్తాం. వారికి ప్రజలే సమాధానం చెబుతారు" అని రేవంత్ అన్నారు. కాగా, నోటీసులకు సమాధానం ఇవ్వడానికి 15 రోజుల గడువు కోరినట్లు రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భాజపా నేతలు నకిలీ వార్తలు, మార్ఫింగ్ చేసిన వీడియోలను ప్రచారం చేస్తున్నారని.. వారిపై కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటామని హస్తం పార్టీ హెచ్చరించింది. నకిలీ వార్తలను కాంగ్రెస్ వ్యాప్తి చేయదని, అది భాజపా చేసే పని అని ఆ పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రతిష్ఠకు భాజపా భంగం కలిగించిందని, దానిపై దర్యాప్తు జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## ప్రజలను నమ్మించి మోసం చేసిన మోదీ

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో

తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లోని హామీల్లో ఐదింటిని అమలు చేస్తున్నాం. గత లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి 25 మంది భాజపా అభ్యర్థులను ఎంపీలుగా ప్రజలు గెలిపిస్తే.. కర్ణాటకకు మోదీ ఇచ్చింది ఒకే ఒక్క క్యాబినెట్ మంత్రి పదవి. గుజరాత్‌లో 26 మంది ఎంపీల్లో ఏడుగురికి మంత్రి పదవులు దక్కాయి. ఇది కర్ణాటకకు జరిగిన అన్యాయం. కరవు వచ్చినా ఆయన ఇచ్చిందేమీ లేదు. కనీసం బెంగళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు.

ప్రజ్వల్ రేవణ్ణ వ్యవహారంపై ఏం బదులిస్తారు: ప్రియాంక

దేశానికి ఎంతో మంది ప్రధానులు వచ్చారని.. వారంతా సత్యమార్గంలో నడిచారని, మోదీ మాత్రం ఏమీ చేయలేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ తప్పుపట్టారు. సేడం సభలో ఆమె ప్రసంగించారు. మహిళల మంగళసూత్రాల గురించి ప్రధాని మోదీ పదే పదే మాట్లాడుతున్నారని.. ఎంతో మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎన్‌డీఏ నేత ప్రజ్వల్ రేవణ్ణ తరఫున ప్రచారం చేసిన మోదీ, అమిత్ షాలు నేడు ఏం బదులిస్తారని ప్రశ్నించారు. క్రీడాకారులను వేధించినా, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడినా మోదీ మౌనంగా ఉంటారని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ మోదీ, అమిత్‌షాలు నిత్యం కాంగ్రెస్‌ను విమర్శించటం తప్ప ప్రజలకు ఏం చేశారో చెప్పరన్నారు.

## ప్రజలను విభజించేందుకు మోదీ కుట్ర: ఒవైసీ

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

ఓటమి భయంతో ప్రజలను విభజించేందుకు ప్రధాని మోదీ భారీ కుట్ర పన్నుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారంటూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ఇటీవల మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. దేశంలో ముస్లింలు ఎప్పటికీ మెజార్టీగా ఉండరని, వారి పట్ల ఈ భయాన్ని మరెంత కాలం కొనసాగిస్తారంటూ మోదీని ప్రశ్నించారు. కేంద్ర గణాంకాల ప్రకారం ముస్లింల సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం పడుతోందని, వారే ఎక్కువగా గర్భ నిరోధక సాధనాలు వాడుతున్నారన్న విషయం చెప్పేందుకు తాను సిగ్గుపడనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పలుచోట్ల ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభల్లో అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని వ్యాఖ్యలను ఖండించారు.

.ఓటమి భయంతో ప్రజలను విభజించేందుకు ప్రధాని మోదీ భారీ కుట్ర పన్నుతున్నారని అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారంటూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ఇటీవల మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. దేశంలో ముస్లింలు ఎప్పటికీ మెజార్టీగా ఉండరని, వారి పట్ల ఈ భయాన్ని మరెంత కాలం కొనసాగిస్తారంటూ మోదీని ప్రశ్నించారు. కేంద్ర గణాంకాల ప్రకారం ముస్లింల సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం పడుతోందని, వారే ఎక్కువగా గర్భ నిరోధక సాధనాలు వాడుతున్నారన్న విషయం చెప్పేందుకు తాను సిగ్గుపడనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పలుచోట్ల ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభల్లో అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని వ్యాఖ్యలను ఖండించారు.వారి పట్ల ఈ భయాన్ని మరెంత కాలం కొనసాగిస్తారంటూ మోదీని ప్రశ్నించారు. కేంద్ర గణాంకాల ప్రకారం ముస్లింల సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం పడుతోందని, వారే ఎక్కువగా గర్భ నిరోధక సాధనాలు వాడుతున్నారన్న విషయం చెప్పేందుకు తాను సిగ్గుపడనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పలుచోట్ల ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభల్లో అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని వ్యాఖ్యలను ఖండించారు.

.వారే ఎక్కువగా గర్భ నిరోధక సాధనాలు వాడుతున్నారన్న విషయం చెప్పేందుకు తాను సిగ్గుపడనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పలుచోట్ల ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభల్లో అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని వ్యాఖ్యలను ఖండించారు.

.

.

# సీఎం రేవంత్‌కు నోటీసులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఫేక్ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారనే అభియోగంతో తెలంగాణ సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు మరో నలుగురు కాంగ్రెస్ నేతలకు దిల్లీ పోలీసులు సోమవారం నోటీసులు అందజేశారు. మే 1న ఉదయం 10.30 గంటలకు దిల్లీ ద్వారకా సెక్టార్‌లోని పోలీస్ ప్రత్యేక విభాగంలో విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ఛైర్మన్ మన్నె సతీశ్, కోఆర్డినేటర్ నవీన్, పీసీసీ కార్యదర్శి శివకుమార్, అధికార ప్రతినిధి ఆస్మా తస్లీంలకు దిల్లీ పోలీస్ ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌధరీ పేరుతో ఈ నోటీసులు జారీ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డికి వీటిని నీరజ్ చౌధరీ అందజేశారు. నోటీసులు అందుకున్నవారు మే 1న విచారణకు హాజరు కాకపోతే సీఆర్‌పీసీ 91/160 కింద క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వాటిలో పేర్కొన్నారు. దిల్లీ పోలీస్ ప్రత్యేక విభాగం ఈ నెల 28న ఐటీ చట్టంతో పాటు ఐపీసీ 153, 153ఏ, 465, 469, 171జీ సెక్షన్ల కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు. అమిత్‌షాపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వీడియోను, పోస్ట్ చేసేందుకు వినియోగించిన ల్యాప్‌టాప్/మొబైల్/ట్యాబ్లెట్‌ను, ఈ వీడియోను ఎక్కడి నుంచి తీసుకున్నారో దానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాన్ని విచారణకు వచ్చే సమయంలో వెంట తీసుకురావాలని సూచించారు.

ఇదీ నేపథ్యం..రాష్ట్రంలో ఇటీవల ఓ సభలో అమిత్‌షా ప్రసంగిస్తూ "భాజపా అధికారంలోకి వస్తే రాజ్యాంగవిరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చెందిన ఆ హక్కులను వారికే ఇచ్చేస్తాం" అని చెప్పారు. దీన్ని కొంతమంది వక్రీకరించి.. రిజర్వేషన్లు అన్నింటినీ పూర్తిగా రద్దు చేస్తామని ఆయన అన్నట్లుగా వీడియోను ఎడిట్ చేశారని భాజపా పేర్కొంటోంది. ఎన్నికల్లో భాజపా గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ ప్రచార సభల్లో రేవంత్‌రెడ్డి సైతం ఆరోపించారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని తాను అనలేదని అమిత్‌షా వివరణ ఇచ్చారు. ఆయన వీడియోను వక్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారని దిల్లీ పోలీసులకు భాజపాతో పాటు కేంద్ర హోంమంత్రిత్వశాఖ(ఎంహెచ్‌ఏ) అధీనంలోని ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

అమిత్ షా 'వీడియో సోర్స్'పై పోలీసుల దృష్టి..

అమిత్ షా వీడియో మూలాల(సోర్స్)ను తెలుసుకునేందుకు 'ఎక్స్'తోపాటు ఇతర సోషల్ మీడియా సంస్థలకు దిల్లీ పోలీసులు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీడియోను ఎవరు వ్యాప్తి చేశారు, మూలం ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాన్ని తెలుసుకునేందుకు స్పెషల్ సెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండర్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ విభాగం.. సామాజిక మాధ్యమ సంస్థల నుంచి సమాచారం కోరింది. కేసుకు సంబంధించి అస్సాంలో ఒకర్ని అరెస్ట్ చేసినట్లు ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ వెల్లడించారు. మరోవైపు, అమిత్‌షాకు సంబంధించి డీప్ ఫేక్, మార్ఫింగ్ వీడియోను ప్రచారం చేస్తున్నారని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి భాజపా ఫిర్యాదు చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెబుతున్నట్టుగా ఉన్న ఫేక్ వీడియోను వైరల్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై చర్యలు తీసుకోవాలంటూ భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి హైదరాబాద్ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు.

# నేడు మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ సభ

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

అల్లాదుర్గం, జోగిపేట, న్యూస్‌టుడే: భాజపా మెదక్, జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థులు రఘునందన్‌రావు, బీబీ పాటిల్‌లకు మద్దతుగా మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం అల్లాదుర్గం మండలం చిల్వర గ్రామ శివారు ఐబీ చౌరస్తాలో మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు జరగనున్న ఈ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మెదక్, జహీరాబాద్ లోక్‌సభ స్థానాలకు సంబంధించి 14 అసెంబ్లీ నియోజకవర్గాలు.. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, కామారెడ్డికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సభకు హాజరు కానున్నారని భాజపా నాయకులు తెలిపారు. 30 ఎకరాల్లో సభ నిర్వహిస్తున్నామని వివరించారు. 1,400 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. 3 హెలిప్యాడ్‌లు నిర్మించారు. ప్రధాని ప్రత్యేక హెలికాప్టర్‌లో మహారాష్ట్రలోని లాతూర్ నుంచి మధ్యాహ్నం 3.20గంటలకు బయల్దేరి సాయంత్రం 4.20కి సభాస్థలికి చేరుకుంటారు. 4.30 గంటల నుంచి 5.25గంటల వరకు బహిరంగసభలో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో 5.55 గంటలకు దుండిగల్ విమానాశ్రయం చేరుకుని అక్కడినుంచి దిల్లీకి వెళ్తారు.

8న వేములవాడకు...

తెలంగాణచౌక్(కరీంనగర్), న్యూస్‌టుడే: మోదీ మే 8న కరీంనగర్ నియోజకవర్గంలోని వేములవాడకు వస్తున్నారని ఎంపీ, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలిపారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో ఆయన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాని పాల్గొనే సభాస్థలిని ఎంపిక చేసేందుకు మంగళవారం మధ్యాహ్నం వేములవాడకు వెళ్లనున్నట్లు చెప్పారు.

1, 5 తేదీల్లో అమిత్‌షా ప్రచారం

భాజపా అగ్రనేత, కేంద్రం హోం మంత్రి అమిత్‌షా మే 1, 5 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని భాజపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో, 5వ తేదీ నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానాల్లో ప్రచారంలో అమిత్ షాపాల్గొంటారు.

# కుట్రల కూటమితో యుద్ధం
# చోడవరం, అంబాజీపేట, పొన్నూరు సభల్లో సీఎం

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో

"రెండు వారాల్లో జరిగే కురుక్షేత్ర మహాసంగ్రామంలో కౌరవసైన్యం, దుష్టచతుష్టయం, చంద్రబాబు, ఆయనకు మద్దతుగా ఉన్న రెండు జాతీయపార్టీలు, దత్త పుత్రుడితో కూడిన కుట్రల కూటమితో యుద్ధం చేస్తున్నాం" అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట, అనకాపల్లి జిల్లా చోడవరం ప్రాంతాల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారసభల్లో ఆయన మాట్లాడారు. చోడవరం సభలో మాట్లాడుతూ, '2014లో చంద్రబాబు ఇప్పుడున్న కూటమిలో ముగ్గురి ఫొటోలు పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా..? హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సింది, ఏమైంది? గోవిందా.. గోవింద. దిల్లీతో రాజీపడి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ గోవిందా..గోవిందా. సింగపూర్‌ని మించిన రాజధాని అని పక్కనే అన్ని హబ్‌లతో కనిపించిన వైజాగ్‌ను వదిలేశారు.. మరి ఆ గ్రాఫిక్స్ రాజధాని ఏమైంది.. గోవిందా! ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి' అన్నారు. 'ఓటుకు రూ.2-5 వేలు ఇస్తారు.. వద్దనకండి తీసుకోండి. ఓటేసే ముందు ఆలోచించి ఎవరివల్ల మేలు జరిగిందో వారికే ఓటు వేయండి' అని సీఎం కోరారు. కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థికరణం ధర్మశ్రీ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు గొల్ల బాబూరావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. సీఎం జగన్ ప్రయాణికులకు పట్టపగలే చుక్కలు చూపించారు.

చోడవరం 'ఇలా.. ఇలా.. అంటూ నవ్వులపాలు జగన్ తన ప్రసంగంలో.. 2014లో తెదేపా ముద్రించిన హామీల కరపత్రంలో ఒక్కో అంశం చదువుతూ.. మీరంతా ఇలా.. ఇలా.. అంటూ చేతులు ఊపాలని (అరచేయి అడ్డంగా ఊపడం) పదే పదే చెప్పించే ప్రయత్నం చేసి నవ్వులపాలయ్యారు. హాజరైనవారిలో కొందరు వ్యాఖ్యానించడం వినిపించింది. మేలు చేసే ఫ్యాన్ ఇంట్లో, సైకిల్ బయట, తాగేసిన టీ గ్లాస్ సింక్‌లో ఉండాలన్నారు. పి.గన్నవరం అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను ప్రజలకు పరిచయం చేశారు. మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం వస్తారనగా, ఉదయం 10 గంటల నుంచే అంబాజీపేట వైపు వచ్చే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో దాదాపు 10 కిలోమీటర్ల మేర ఇబ్బంది ఎదురైంది. మండుటెండలో ట్రాఫిక్ ఆంక్షలతో అంతా ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఆలోచించి ఓటేయాలి

గుంటూరు జిల్లా పొన్నూరు సభలో మాట్లాడుతూ, పేదవారికి మంచి చేయని కూటమితో జగన్ ఒక్కడే యుద్ధం చేస్తున్నారని చెప్పారు. రాబోయే అయిదేళ్లలో ఇంటింటి అభివృద్ధి, పేద కుటుంబాల భవిష్యత్తు, తలరాతల్ని నిర్ణయించే ఎన్నికలు అని, ఆలోచించి ఓటేయాలని కోరారు. చంద్రబాబు హైదరాబాద్‌కు వెళ్లిపోయే కాలం వచ్చినప్పుడు విలన్లందరికీ హీరో బచ్చాగానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. తాను ఇంటింటికీ మంచి చేసి ఎన్నికల్లో ఒంటరిగా నిలబడి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానని, 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఒక్క మంచిపనైనా చేశారా? అని ప్రశ్నించారు. మంత్రివర్గంలో 68%, భర్తీచేసిన ప్రభుత్వ ఉద్యోగాల్లో 80%, ఆలయ కమిటీలు, నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ కాంట్రాక్టుల్లోనూ 50%, ప్రస్తుత ఎన్నికల్లో 50% సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చి సామాజిక న్యాయాన్ని ప్రపంచానికి చూపించామన్నారు. కాగా పొన్నూరులో సీఎం ప్రసంగం చప్పగా సాగింది. పొన్నూరు అభివృద్ధికి ఏం చేస్తామో చెప్పకపోవడంతో ప్రజల్లో ఉత్సాహం కనిపించలేదు. కొందరు ఆటోల్లోంచి దిగకుండా అక్కడే ఉండిపోయారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం ఎప్రిల్ 30,2024
హైదరాబాద్

## గుంటుపల్లి తెలుగుదేశం పార్టీకి చెందిన 13 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరిక



అక్షర విజేత: చింతలపూడి
ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ పరిధి కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీకి చెందిన 13 కుటుంబాల వారు చింతలపూడి మరియు నూజివీడు నియోజకవర్గాల పరిశీలకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో వారి గృహము వద్ద వైయస్సార్సీపి తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలనే ఉద్దేశంతో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే ఉద్దేశంతో గోపాల్ యాదవ్ నాయకత్వంలో నడవాలని వైసీపీలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మందలపు కృష్ణారావు, మోరంపూడి సత్యనారాయణ, గుంటుపల్లి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రతీక లో దేవులపల్లి రమేశ్ చోటు




అక్షర విజేత, నంగునూర్ :- సమ్మక్క- సారలమ్మలపై జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర, అట్టి జాతరపై బండి ఉష, సంపాదకత్వంలో 535 మంది కవుల, కవయిత్రుల విరచిత కవిత, గేయ, పద్య, మహా సంకలనం, శ్రీ సమ్మక్క -సారలమ్మల మేడారం జాతర,పై విశిష్టతను తెలిపే విధంగా ఆత్మ గౌరవ ప్రతీక, పుస్తకాన్ని తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా నంగునూరు మండల కేంద్రానికి కు చెందిన ఎంజేపి, తెలుగు అతిధి ఉపాధ్యాయుడు,రచయిత దేవులపల్లి రమేశ్,కు ఆత్మగౌరవ ప్రతీకలో, మహా సంకలనంలో, అంబరమంటే సంబురం, కవితకు చోటు దక్కింది. తనకు భాగస్వాములను చేసినందుకు బండి ఉషాకు కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత పుస్తక ప్రతులను కవి లక్ష్మయ్య, మహా సంకలనం అందజేశారు.

## పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



అక్షర విజేత నేలకొండపల్లి
పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మార్తి సురేష్ - కళ్యాణి వారి కుమారుడి పుట్టు వెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవదల్ కన్వీనర్ బచ్చలికుర నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి దేవేందర్,ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్తి కోటి, బచ్చలకూరి రాములు, బచ్చలకూరి సత్యం,సుంకర భూచక్రవర్తి, షేక్ మైబు పాషా,కనతల సాయి, షేక్ అజ్జు, జమిల్ పాషా, షేకే రియాన్, తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమంలో ఇన్నాళ్లకు సరైనోడు తగులుకున్నాడు

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ఏరా అబ్బాయ్''' ఇన్నాళ్లకు మన ఏరియాలో మన పెధకంశెట్టోడికి సరైనోడు తగులుకున్నాడు రా''''అదేటి బాబాయ్ పుసుక్కుని అలా అనేసావ్''''అంతే కదరా మరి ఇంతవరకు మన లోకాలిటీని మకుటం లేని మహారాజులా ఎలీసాడు'''ఇంక చూడు ఈ ఎలక్షన్లో దబుడు దిబుడే''' అదేటి బాబాయ్ నువ్వు చెప్పింది నాకు ఏమీ బురకెక్కి చావట్లేదు''''ఓరి తెలివి తక్కువ దద్దమ్మ''''ఇప్పుడు మన పెధకంశెట్టోడికి పోటీ ఎవరు ఆడారోడు అదేరా మం తులసి రావు గారి అబ్బాయి ఆనంద్ బాబు, పెధకంశెట్టోడు అంటే ఇప్పటికే నీకు అర్థం అయిపోవాలి, అదే రా అబ్బాయి మన అప్పలనరసింహం గోరి అబ్బాయి,ఈలు ఇద్దరు మనోలే, ఇప్పుడు వచ్చిన తంటా ఏంటంటే,బాబాయ్ అని ఒకడు వస్తున్నాడు, మావయ్య అనుకోని ఇంకోడు వస్తున్నాడు, ఇద్దరిలో ఎవరికోటయ్యాలో తెలియటం లేదు రా అబ్బాయి, ఫోనీ లే గాని బాబాయ్ ఈసారి కి మాత్రం ఆడారోడికి గుద్దేద్దాం ,ఎందుకంటే రాత్రనకా పగలనకా తెగ తిరిగేత్తుండు, మండుటెండల్లో కూడా అతగాడి అక్క, భార్య, బంధువులు కూడా కాళ్లు కి చక్రాలు కొట్టుకొని తిరిగేస్తున్నారు, ప్రభుత్వ పెన్షన్లు రానోలకు తన జోబులో డబ్బులు ఇచ్చేత్తుండు,అలాగే మన నియోజకవర్గంలో ఎవరు ఏదడిగినా నన్ను ఎమ్మెల్యే ని సేసుకోండి మీకేది కావాలన్నా నేను సేసి పెడతాను,అవసర మయితె నా డబ్బు ఖర్చు పెట్టి మీకు మేలు సెత్తాను అంటున్నాడు,ఇదేమాట అతగాడి తోడబుట్టిన అక్క సెపుతుంది,కట్టుకున్న భార్య కూడా సెబుతుంది,అలాంటప్పుడు మన గాలి కూడా ఆడారోడి వైపె మల్లేత్తుంది''''మరి నువ్వేటంటావ్, నువ్వన్నదీ నిజమెగాని నాకూ అలాగె అనిపిత్తుంది కానీ పెధకంశెట్టోడు మనోడురా బుజ్జి '''బాబాయ్ నువ్వేటంటె అను నేనుమాత్రం ఆడారి ఆనంద్ బాబుకె ఓటు ఎత్తాను, ఇన్నాళ్లకు పెధకం శెట్టోడికి సరైనోడు తగులుకున్నాడు, ఇది పశ్చిమ లో ఓ టి స్టాల్ దగ్గర



వరసకు బాబాయ్ ,అబ్బాయిల సంభాషణ , పశ్చిమంలో ఆడారి ఆనందబాబు జోరు చూస్తుంటే అలాగే ఉంది, ఒకవైపు భార్య మరో వైపు సోదరి మండుటెండల్లో కూడా కాళ్లకు చక్రాలు కొట్టుకొని తిరిగేస్తున్నారు, జోరుగా హుషారుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు, ఒక్కసారి మీ ఆనంద బాబుకి అంటూ అవకాశాన్ని ఇవ్వమని అభ్యర్థిస్తున్నారు, నియోజకవర్గంలో ఇన్నాళ్లకు సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబుకి సరైనోడు తగులుకున్నాడని ఓటర్లు అభిప్రాయపడుతున్నారు, ఎందుకంటే నియోజకవర్గంలో ప్రభుత్వ పెన్షన్లు రాని వాళ్లకు తన సొంత డబ్బులతో పెన్షన్లు అందజేస్తున్నాడు, ఏ పదవి లేకుండానే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఘంటాపథంగా చెబుతున్నాడు, ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్న ఇలాంటి వాడు ఎమ్మెల్యేగా గెలిస్తే గెలిపించుకుంటే మన సమస్యలన్నీ తీరిపోతాయని ఆలోచనలో పడ్డారు ఓటర్లు, ఇంతవరకు గనబాబుని గెలిపించుకుని ఏకచత్రాధిపత్యంగా మనల్ని ఏలే అవకాశం ఇచ్చాం, ఈసారి ఇతను మనోడే కదా ఆనంద్ కు అవకాశం కల్పిద్దామని అభిప్రాయంతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారని తెలుస్తుంది,



ఇప్పటివరకు ఎమ్మెల్యేగా కొనసాగిన గనబాబు తన నియోజకవర్గంలో ఒక ఎన్ఏడి ఫ్లైఓవర్, ఎన్ ఎస్ టి ఎల్ రోడ్డు, గోపాలపట్నం లో ఇండోర్ స్టేడియం, రామ్మూర్తిపేట, చంద్ర నగర్ లో లో అండర్ పాస్ వే లు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశానంటూ చెప్పుకోవటానికి కనిపిస్తున్న కూడా, మరి ఈ ఒక్కసారి కి ఆనంద్ కుమార్ కు అవకాశం ఇవ్వాలని ఆలోచనతో పశ్చిమ లో ఓటర్లు ఉన్నారని పై సంభాషణ ద్వారా అర్థం అవుతుంది, ఏది ఏమైనా ఎమ్మెల్యే అయిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలను చేసిన గణబాబుకు ఓటు వేస్తారో-ఎమ్మెల్యే కాకుండానే ప్రభుత్వ పెన్షన్లు అందని వాళ్లకు తన సొంత డబ్బులతో పెన్షన్లు అందజేస్తున్న, అలాగే విద్యార్థులకు తన ట్రస్టు ద్వారా సహాయపడుతున్న, ఆనంద్ కుమార్ కు నియోజకవర్గ ప్రజలు ఓటు వేస్తారో మరి చూడాలి, ఏదైతేనేమి ఎప్పుడు లేని విధంగా ఈ ఎన్నికలలో ప్రత్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అయినటువంటి గణబాబుకు సరైనోడు తగులుకున్నాడని నియోజకవర్గం ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# నూతన కమిటీ బాధ్యత స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించుకున్న కలయిక వాకర్స్ క్లబ్

అక్షర విజేత, మధిర
మధిర కలయిక వాకర్స్ క్లబ్ 2024, 26 నూతన కమిటీని మధిర పక్కన దెందుకూరు రోడ్లో ఉన్న ఏ వన్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో క్లబ్ యొక్క నూతన కమిటీని, క్లబ్ 76 మంది సభ్యులందరు కలసి గౌరవ అధ్యక్షులుగా వేమూరి సునీల్ కుమార్, అధ్యక్షులుగా ఇరుకుల్ల బాలకోటేశ్వరరావు, జనరల్ సెక్రెటరీగా పరంకుశం శ్రీనివాసరావు, ట్రెజరర్ గా కాజా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా అప్పన లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ గా చంద్రకోటయ్య, స్పోక్ పర్సన్ గా టీవీ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా చావలి రామరాజు, ఆల్ ప్రాజెక్ట్ చైర్మన్ గా కటికల సీతారామరెడ్డి, మీడియా సెల్ చైర్మన్ గా వాసంశెట్టి కోటేశ్వరరావు, అన్న వితరణ ప్రోగ్రాం హెడ్ గా డోకుపర్తి సత్యం బాబు ను మరియు క్లబ్ సభ్యులందరిని వివిధ శాఖలలో ఎన్నుకోవడం జరిగినది, క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్ కుమార్ అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు మరియు క్లబ్ సభ్యులందరి చేత బాధ్యత స్వీకార ప్రమాణం చేయించి బాధ్యత స్వీకార పత్రాలను సభ్యులందరికీ అందజేసినారు అనంతరం క్లబ్ సభ్యులందరికీ డిన్నర్ ఏర్పాటు చేసినారు...

ఈ కార్యక్రమంలో నాగు బండి వంశీ, కొప్పరపు బాల కోటేశ్వరరావు, కోన ధని కుమార్, గిరిశాల జగన్మోహన్ రావు, చిట్యాల శేషు, ఎర్రి వీరయ్య, ఇరుకుల్ల నాగేశ్వరరావు, ఇరుకుల్ల సురేష్, కలవారి బ్రహ్మం, కన్నె ధార చంద్రశేఖర్, కర్లపూడి వాసు, కోన జగదీష్, మైలవరపు వీరభద్రరావు, నాళ్ల నారాయణరావు, నాళ్ల శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, నంబూరు శ్రీహరి, కటికల వెంకట కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి, మహంకాళి శ్రీనివాసరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, సిద్ధంశెట్టి సందీప్, చెడే రామకోటేశ్వరరావు, చెంద్యాల కోటేశ్వరరావు, గడ్డమణుగు భద్రం, గుర్రాల రంగారెడ్డి, కేతేపల్లి శ్రీనివాసరావు, రాయపూడి నాగభూషణం, బండి వెంకటేశ్వర్లు, బోనాల నాగేశ్వరరావు, చెడే కృష్ణ, చిన్నం శ్రీనివాసరావు, కాజా రమణ, మేడిశెట్టి కేశవరావు, అమరా నాగేశ్వరరావు, కుడుదుల వెంకన్న, శీలం చెన్నారెడ్డి, తల్లపురెడ్డి రామిరెడ్డి, వందనపు శ్రీనివాసరావు, అబ్బూరి రాజు, ఐలూరు కృష్ణారెడ్డి, చిత్రారపు రమణ, డోకుపర్తి మురళి, గుండెల మురళి, కరణం అప్పలస్వామి, కర్నాటి వెంకట




కృష్ణారెడ్డి, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మేడిశెట్టి రమేష్, నడిపల్లి రంగా, పరంకుశం మధు, పసుమర్తి రఘురాం, పసుమర్తి శ్రీనివాసరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, షేక్ నాగుల్ మీరా, తమ్మవరపు కృష్ణయ్య, తోలపు రాంబాబు, తుమ్మలపూడి నవీన్, వల్లెం వెంకట ప్రసాద్, వంగాల చంద్రం గౌడ్, ఉప్పునూతల నరసింహారాజు, ఎర్ర రమణారావు తదితరులు పాల్గొన్నారు

# ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం,గెలుపే ధ్యేయంగా పనిచేయాలి...

అక్షర విజేత,: మరికల్/ధన్వాడ:
పేట జిల్లా మరికల్ మండలంలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమం ప్రారంభించారు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం గజ్జలమ్మ గద్ద విధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ గజ్జలమ్మ అమ్మకు టెంకాయ కొట్టి ప్రచారం ప్రారంభించినారు, ఈ విషయమై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వారన్నారు,ఇట్టి కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు కె. హరీష్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు జంగిడి ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు జి.కృష్ణయ్య , ఓబిసి మండల అధ్యక్షులు పి. సత్యన్న, ఉపాధ్యక్షులు గొల్ల రాజు,సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్,జంగిడి రవి, తిరుమలయ్య, గోరకాజా, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మడ్డి రాజు, సీమ గోపాల్, నాగన్న, మంగలి రఘు, మంగలి నరసింహులు, పోలేమోని రామకృష్ణ, జాకీర్, అనిఫ్, అంజప్ప, రామకృష్ణ, ముస్తఫా,గోపి, అల్లాబక్షు, తదితరులు



పాల్గొన్నారు.

విజేత
మంగళవారం ఎప్రెల్ 30,2024
హైదరాబాద్






# అక్షయను సన్మానించిన ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన బూరం పర్వతాలు – స్వరూపల కుమార్తె అక్షయఆసిఫాబాద్ లోని మోడల్ స్కూల్ లో ఎంపీసీ గ్రూప్ లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం అక్షయని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు సన్మానించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ ధితుల శ్రీనివాస్, చనకపురే గణపతి ఉన్నారు.

# ప్రమాదవశాత్తు పశువుల మేత గడ్డివాము దగ్ధం రైతును పరామర్శించిన చిన్నారెడ్డి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :
వనపర్తి గడ్డివాము దగ్ధం అయిందని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి నర్సింగాయిపల్లి లో కుమ్మరి నాగయ్య రైతును పరామర్శించడం జరిగింది.పశువుల మేత కొరకై 100000 రూపాయలు విలువైన గడ్డివామును కొనుగోలు చేశారన్న ప్రమాదవశాత్తు దగ్ధం అయిందని ప్రభుత్వం పరంగా సహాయం అందజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పద్మ పరుశరామ్, గోపాలపేట మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, బి కృష్ణ, సత్యారెడ్డి, రాగి వేణు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



అక్షర విజేత, మరికల్/ధన్వాడ:
పేట జిల్లా ధన్వాడ మండల, గున్ముక్ల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ బాలయ్య గౌడ్, వార్డ్ మెంబర్ %జీ%. అశోక్ గౌడ్, మిగతా బి ఆర్ యస్ నాయకులు, సోమవారం భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో, పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు, వీరికి కాంగ్రెస్ కడువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# సారు ఇకనైనా పట్టించుకోరా.




అక్షరవిజేత, కొండమల్లేపల్లి.
కోదాడ నుండి జడ్చర్ల వరకు గల 167 జాతీయ రహదారి పై ఏర్పాటుచేసిన ఐమాస్ట్ దీపాలు కొండమల్లేపల్లిలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో గత రెండు నెలలుగా వెలగడం లేదు. దానితో రాత్రి వేళలో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ అంశంపై అధికారులను అడగగా చేయిస్తాం అని చెప్పడమే తప్ప పట్టించుకోవడం లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని లైట్ లు వెలిగేల చేయగలరని ప్రజలు కోరుతున్నారు.

# గద్వాల:ఎన్నికల్లో అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటేయండి రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం :ఆర్ఎస్ ప్రవీణ్

అక్షర విజేత గద్వాల బ్యూరో:

**కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కు వారంటీ లేని హామీలు ఇచ్చినది.**
**పదేళ్ల కెసిఆర్ పాలనలో అభివృద్ధి.. 100 రోజుల కాంగ్రెస్ పాలనలో కరువు**
**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ..**
**శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి**



గద్వాల నియోజకవర్గం లో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది.నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో కె.టి దొడ్డి మండల లో ఎన్నికల ప్రచారంలో ప్రారంభించడం జరిగినది.ఎమ్మెల్యే కి ఎంపీ అభ్యర్థి కి ప్రజాప్రతినిధులు నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ....

60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్ల తెలంగాణ పాలనాల్లో కేసీఆర్ నాయకత్వంలో సాధ్యం కావడం జరిగింది. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యం కావడం జరిగింది. కెసిఆర్ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి అనేకమైన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ ని గర్వంగా చెప్పారు.

గతంలో ఈ ప్రాంతంలోని రైతులు జీవనోపాధి కోసం కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా పరిస్థితి ఉండేది. కెసిఆర్ పాలనలో రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు 24 గంటల కరెంటు సాగునీరు అందించి ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగింది. ఇప్పుడు మళ్లీ 100 రోజుల్లో కరువు ఏర్పడింది. నీళ్లు లేక కరెంటు లేక పంటలు ఎండిపోవడం పరిస్థితి వచ్చింది. రైతులకు ఎన్నికల అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు 15000 ఇస్తాను ఇయ్యలేదు ఊరికి సబ్సిడీ 500 రూపాయలు ఇయ్యలేదు రైతులకు రైతు మూలం రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇంతవరకు చేయలేదు. కాబట్టి రైతులు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి గెలిపించాలని కోరారు.
ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ.....

నేను నడిగడ్డ వాసి పుట్టిన బిడ్డ పదేళ్లలో కెసిఆర్ పాలనలో గురుకులాల సంక్షేమం కోసం కేసీఆర్ సహకారంతో కార్యదర్శిగా పనిచేసే పది లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తుని తీర్చిదిద్దడం జరిగింది. నేడు ఆ విద్యార్థులు అతుస్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. భవిష్యత్తులో మీ పిల్లలు కూడా ఇదేవిధంగా మంచి ఉన్నత స్థాయికి స్థాయికి ఎదిగే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినది అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారం చేపట్టడం జరిగింది. ఇప్పటివరకు ఎలాంటి హామీ గ్యారెంటీలను అమలు చేయలేక పోయినది. కేవలం మాటలు తప్ప చేతలు లేని ప్రభుత్వంగా మారింది.

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ప్రలోభాలు పెట్టడం జరిగింది ఎన్నో ప్రభుత్వంలో అధికార పదవిలను ఇస్తామని మాటలు చెప్పడం జరిగింది. వాటన్నిని వాటిని కాదని కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతుందని కెసిఆర్ సారథ్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కెసిఆర్ ఆశీస్సులతో పోటీ చేయడం జరుగుతుంది కాబట్టి మీరందరూ ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే నాగర్ కర్నూల్ లో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ తరఫున ప్రశ్నించే గొంతుగా నిలబడి గద్వాల నియోజకవర్గంలో ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానని. విద్యారంగం అభివృద్ధి కొరకు రైతుల అభివృద్ధి కొరకు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రతిరోజు కృషి చేస్తానని తెలిపారు.

త్వరలోనే మే 13వ తేదీన జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తు పైన ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, సత్యం రెడ్డి, శ్రీధర్ గౌడ్, చక్రధర్ రావు, ఎంపీపీలు మనోరమ్మ, ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జెడ్పిటిసి లు రాజశేఖర్,పద్మ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుంద, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సేట్



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మైనార్టీ గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన బిచ్కుంద మండల కేంద్రంలోని 14,15 వార్డులలో కరపత్రాలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత ప్రయాణం, గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీతో పది లక్షల వరకు ఉచిత వైద్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికొద్ది రోజుల్లోనే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. కావున ప్రజలందరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నౌషా నాయక్, శెట్కార్ సాహెల్ సేట్,భానోత్ రాజు,అజీమ్,ఖదీర్,రఫీక్,షాదుల్,అమద్, ముక్రం ఖాన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాము బాధితుడుని పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి పట్టణం నాలుగవ వార్డు నర్సింగాయపల్లికి చెందిన కుమ్మరి నాగన్న తన గేదెల కోసం సమకూర్చుకున్న ఏడు ట్రాక్టర్ల వరిగడ్డి వాముకు ఈనెల 27వ తేదీన నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. 30 గేదెలను పెంచుకుంటూ తద్వారా వచ్చే పాడిని విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగించే ఆ కుటుంబం గేదెల కోసం సమకూర్చుకున్న గడ్డి పూర్తిగా కాలిపోవడంతో మూగజీవాలకు ఆహారం ఏర్పాటు చేయలేక నానా యాతన పడుతున్నారని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన తక్షణ సహాయంగా గేదెలకు పశుగ్రాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరింత పశుగ్రాసం వారికి అందేలా చూస్తానని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే ఇచ్చిన భరోసా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ముంబై మన్నెంకొండ, శేఖర్ రెడ్డి, నందిమల్ల చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కె.యం.ఆర్ గార్డెన్స్ లో పాశం మలారెడ్డి – సుకన్యల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి–లక్ష్మి భవాని ల,పాత్లవత్ తండ లో రాంకోటి – దేవి ల కుమారుడు మోహన్– శైలజ ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఉప గంధం సురేష్ , తోటపల్లి కిరణ్, మోత్య నాయక్ రమేష్ నాయక్ , అంజి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సేట్



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మైనార్టీ గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన బిచ్కుంద మండల కేంద్రంలోని 14,15 వార్డులలో కరపత్రాలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొన్ని నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత ప్రయాణం, గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీతో పది లక్షల వరకు ఉచిత వైద్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికొద్ది రోజుల్లోనే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. కావున ప్రజలందరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నౌషా నాయక్, శెట్కార్ సాహెల్ సేట్,భానోత్ రాజు,అజీమ్,ఖదీర్,రఫీక్,షాదుల్,అమద్, ముక్రం ఖాన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము బాధితుడుని పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి పట్టణం నాలుగవ వార్డు నర్సింగాయపల్లికి చెందిన కుమ్మరి నాగన్న తన గేదెల కోసం సమకూర్చుకున్న ఏడు ట్రాక్టర్ల వరిగడ్డి వాముకు ఈనెల 27వ తేదీన నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. 30 గేదెలను పెంచుకుంటూ తద్వారా వచ్చే పాడిని విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగించే ఆ కుటుంబం గేదెల కోసం సమకూర్చుకున్న గడ్డి పూర్తిగా కాలిపోవడంతో మూగజీవాలకు ఆహారం ఏర్పాటు చేయలేక నానా యాతన పడుతున్నారని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తక్షణ సహాయంగా గేదెలకు పశుగ్రాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరింత పశుగ్రాసం వారికి అందేలా చూస్తానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే ఇచ్చిన భరోసా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ముంబై మన్నెంకొండ, శేఖర్ రెడ్డి, నందిమల్ల చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశీర్వాదం తీసుకున్న నూతన వధూవరులు

అక్షర విజేత గజ్వేల్ :–




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని కోడిమల్ల ప్రసాద్ మౌర్య. వారి చెల్లె కన్యాకుమారి ( కళ్యాణి) సతీష్ తో ఆదివారం రోజున ప్రజ్ఞాపూర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వివాహం జరిగింది అనంతరం రాత్రి సమయంలో కుల అధ్యక్షుడు పరశురాం,సమరు పరశురాం ఆధ్వర్యంలోని వీధి దీపాలతో బానసంచరాలు పేల్చుతూ పెద్ద ఎత్తున యువతి యువకుల చిందులు వేస్తూ కొనసాగారు అనంతరం ప్రజ్ఞాపూర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారి ఆశీర్వాదం తీసుకున్న నూతన వధూవరులు ఈ కార్యక్రమంలో ఎల్లేష్,నాగరాజ్,ప్రసాద్, శ్రీకాంత్,గణేష్,బాబు,నరేష్ యాదవ్, నవీన్ అభి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బిఆర్ఎస్ ను ఓడిద్దాం.

### భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలుపించుకుందాం

## బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా కేంద్రంలోని వార్డులలో బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము సోమవారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశంలోని నరేంద్ర మోడీ నాలుగో స్థానాన్ని తెచ్చిన ఘనత నరేంద్ర మోడీది చంద్రయాన్ త్రీ సక్సెస్ చేయడం ఘనత నరేంద్ర మోడీకి దక్కింది భారతదేశంలో చోడ పాటు దారులు టెర్రరిస్టులు చొరబడడం చాలా తక్కువ అయింది భారతదేశంలో నరేంద్ర మోడీ పేరు చెప్పగానే టెర్రరిస్టులు పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చినాడు వనపర్తి నియోజకవర్గం నుండి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు భారీ మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయం లో ఆరు గ్యారంటీ లు వంద రోజుల్లో చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇంకోసారి ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ కి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మన పిల్లల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు బాగుండాలంటే కేంద్రం లో మరో సారి మన నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కావాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, వనపర్తి పట్టణ బిజేవైఎం అధ్యక్షులు ఎద్దుల రాజు, బిజెపి సీనియర్ నాయకులు సుమిత్రమ్మ, ఎద్దుల రవి, రాయన్న సాగర్, బాలస్వామి, రాము, సామెల్, సుబ్రహ్మణ్యం, పికిలి వెంకటేష్, బొడ్డుపల్లి వెంకటేష్, ఎర్ర రవి, బూతు అధ్యక్షులు శ్రీనివాసులు, నరేష్, బాలరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అంకమ్మ జాతర

### నామ,సండ్ర,సంపత్ కుమార్ లు హాజరు.

## కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ.

అక్షర విజేత తల్లాడ:
ఖమ్మంజిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గత ఐదు బుధవారం నుండి ఆదివారం వరకు రోజులుగా అంకమ్మ జాతర ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం జాతర ముగింపు రోజు కమిటీ వారు నిర్వహించిన మహా అన్నదానాన్ని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్థానిక నాయకులు కలసి ప్రారంభించారు. అనంతరం సాయంత్రం జరిగే కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు,సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,శ్రీ కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవార్లకు అభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను వారు



పరిచయంచేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంచేత జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ వారికి వారు సూచించారు, ఎవ్వరికి ఇటువంటి అసౌకర్యం కలగకుండా అంకమ్మ దేవాలయ కమిటీ వాలంటీర్స్,ప్రత్యేక బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉందని కమిటీ వారు ప్రతినిధులకు తెలియజేశారు.



జాతర ఏర్పాట్లు పట్ల వారు సంతృప్తి చెందారు. జాతరను ఇంత వైభవంగా నిర్వహించడంలో ప్రధాన భూమిక పోషించిన కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావును ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్య విజ్ఞానంతో పాటు సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుంది

## వయోజన విద్యాశాఖ వరంగల్ డిప్యూటి డైరెక్టర్ డి.డి ఏ. బాబురావు

అక్షర విజేత మందమర్రి
విద్యను అభ్యసించడం వలన విజ్ఞానముతో పాటు సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుందని వయోజన విద్యా శాఖ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఏ. బాబురావు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా బుదవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని వయోజనవిద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అభ్యాసకులు, శిక్షకులతో ముచ్చటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు మాత్రమే కుటుంబాన్ని సమాజాన్ని తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు. చదువుకునేందుకు వయసు అడ్డం కాదని మహిళలు విద్యను మధ్యలో అపవద్దని ఓపెన్ డిగ్రీ, ఇంటర్ చదువుకునేందుకు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. వయోజన విద్యా కార్యక్రమాల్లో మంచిర్యాల జిల్లా ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. హార్టి కల్చర్, సెరి కల్చర్ జిల్లా అధికారి వి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్య వల్లనే మనిషికి సమాజంలో గౌరవం పెరుగుతుందని అన్నారు. పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి జిల్లా స్థాయి అధికారిగా ఎదిగినట్లు తెలిపారు. విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఉన్నతంగా ఎదిగిందుకు విద్య తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ



మహిళలకు చదువుతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లా అధికారుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం అభ్యాసకులు నోట్స్ ను అందించారు. ముఖ్య అతిథిలను శిక్షకులు ఘనంగ సన్మానించారు.
ఈకార్యక్రమంలో విద్యా శాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ ఏ. సత్యనారాయణ మూర్తి, డి.అర్.పి లు పోకల వెంకటేశ్వర్లు, అశోక్ రావు, బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, రామసాని శేఖర్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

## చిన్న మూల్కనూర్ లో ఘనంగా దుర్గమ్మ తల్లికి బోనాలు

అక్షర విజేత:చిగురుమామిడి:
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో సోమవారం దుర్గమ్మ తల్లికి ఎంపీటీసీ సభ్యులు పెసరి జమున రాజేశం ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప నుండి అమ్మవారికి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళ శివసతుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. దుర్గ మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గోడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. వారం రోజులుగా జరుగుతున్న దుర్గ మాత విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని గ్రామ ఎంపీటీసీ సభ్యుడు పెసరి జమున రాజేశం తెలిపారు. జాతరను విజయవంతం చేసిన గ్రామస్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే రమణరెడ్డిని కలిసిన జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు. పలువురికి పార్టీలోకి ఆహ్వానం.



**అక్షర విజేత తల్లాడ:** తల్లాడ నాయకులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు సోమవారం ఖమ్మం బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా మాజీ ముఖ్యమంత్రులపై కామారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన రమణారెడ్డికి చల్ల నాగులు శుభాకాంక్షలు తెలియజేశారు. రమణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని కష్టపడే వారికి పార్టీ మంచి గుర్తింపు ఇస్తుందని తెలిపారు. నూతనంగా పార్టీలోకి వచ్చి ఇతర పార్టీ నాయకులను బిజెపిలోకి రావడానికి కృషి చేస్తున్న నాయకులు చల్లా నాగులను అభినందించారు. అనంతరం ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చేతుల మీదుగా నాగులు సమక్షంలో తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్ ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటింటికి బిజెపిని తీసుకెళ్తున్న నాయకులకు ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చల్ల నాగులు, చల్ల నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, కొమురవెల్లి:** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ మండల్ కాంగ్రెస్ నాయకులు సానాది భాస్కర్, సార్లలింగం, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకోవడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు.

## 100 కిలోల ముత్యాల తలబ్రాలను ప్రకటించిన భద్రాచల దేవస్థానం నేడు అధికారుల చేతుల మీదుగా అందజేయనున్నారు.



**అక్షర విజేత గజ్వేల్ :-**
శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా నిర్వహించి కళ్యాణానికి అందించిన శుభ సందర్భంగా భద్రాచల దేవస్థానం వారు 100 కిలోల ముత్యాల తలాంబ్రాలను ప్రకటించింది.మంగళవారం నాడు భద్రాచల దేవస్థానం వారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేయనున్నారు.

# ఉద్దెర మాటల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికలలో ఓడిస్తాం

## బిజెపి మండలాధ్యక్షుడు బూర్గోజు నాగరాజు





**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చల, లెనిన్ నగర్ లో సోమవారం రోజున బిజెపి ఇంటింటి ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్న కొమురవెల్లి బిజెపి మండలాధ్యక్షుడు బూర్గోజు నాగరాజు మాట్లాడుతూ పాల్గొని 60 ఏళ్ల కాంగ్రెస్ స్కాముల పాలనలో మోసపోయిన దేశ ప్రజల మాన ప్రాణాలకు ఆస్తుల పరిరక్షణకు దేశ భద్రతకు దేశంలోని ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా బ్రతకడానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పాలనలో రైతులు మహిళలు అందరు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారని పెనం మీద పొయ్యిలో పడ్డ చందంగా తెలంగాణ ప్రజల పరిస్థితి ఉందని రైతులకు ఇస్తానన్న రెండు లక్షల రుణమాఫీ దేవుళ్ల పేరు చెప్పుకొని దాటవేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నారని మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 చెల్లిస్తానని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అని దీనికి ప్రతి చర్యగా తెలంగాణ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని మా ఇంటింటి ప్రచారంలో మేము గమనించాం. కరోనా కష్టకాలంలో ప్రతి పౌరుడికి కరోనా టీకా ఇప్పించి ఆదుకున్నారు 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో వడ్ల ధర 1100 రూపాయలు ఉంటే పది సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో 2200 రూపాయలు అయిందని కిసాన్ సమ్మాన్ నిధి కింద భూమి ఉన్న ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు మోడీ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. మోడీ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని మరుగుదొడ్లు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వీధి దీపాలు స్వచ్ఛభారత్ కింద గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ హరితహారం కింద మొక్కల పంపిణీ ఉపాధి హామీ కూలీలకు 300 వేతనం వచ్చేలా హామీ ఇచ్చిన నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వంగ శివారెడ్డి, మండల కార్యదర్శి తలారి నాగరాజు, బూత్ అధ్యక్షులు మూటకోడూరు శ్రీనివాస్ చారి, పుల్లం కిష్టయ్య, పిన్నింటి ముకుందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత మందమర్రి**
అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాకారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భగా జిల్లా నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధు,సీనియర్ కొరియోగ్రాఫర్ ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ.. ఆధునిక బ్యాలెట్ సృష్టి కర్త జీన్ జార్జ్ నొవెర్రే జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా కళాకారులు జరుపుకుంటున్నారని అన్నారు. కళాకారులు తమ వంతు బాధ్యతగా సమాజాన్ని మేల్కొలిపి విధంగా కళలను ప్రదర్శించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ కొరియోగ్రాఫర్ లు రామగిరి అర్జున్.అడ్డూరి లక్ష్మణ్. రిథం సది, పందిన మనోహర్,రమేష్,అశ్విని,ఉడుత సాగర్, ప్రేమ్, స్టాలిన్, తిరుపతి, విజయ్,దినేష్, శ్రీధర్,సాయి, ప్రశాంత్, కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అల్లాదుర్గం లో మోడీ సభను విజయవంతం చేయండి

## భాజపా మండల అధ్యక్షులు నవీన్ గుప్తా

**అక్షరవిజేత,టేక్మాల్ :**
ప్రధాని నరేంద్రమోడీ అల్లాదుర్గం లో నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకు భజప్ప భజప్ప మండల భాజపా మండల అధ్యక్షులు నవీన్ గుప్తా పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు నవీన్ గుప్తా. భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం లో జిల్లా కార్యవర్గ సభ్యులు నాయికోటి శామయ్య ఎల్లుపేట రాజు, గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ అధ్యక్షతన సోమవారం నాడు టేక్మాల్ లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ – నరేంద్రమోడీ గారి సమర్థవంతమైన పాలనను ప్రజలందరికి తెలిసేలా గత నెల రోజులుగా గడప గడపకు బీజేపీ నినాదాలతో మనం అలుపెరగకుండా అనేక రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాము, అదే స్ఫూర్తి తో అదే ఉత్సాహంతో ప్రజలను అభిమానులను ఏకం చేస్తూ అత్యధిక సంఖ్యలో జనసమీకరణ చేయాలన్నారు. అల్లాదుర్గం లో జరిగే బహిరంగ సభకు ఐదు లక్షల మంది జనసమీకరణ వైపు అడుగులేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల




ఇన్చార్జ్ జగదీష్ పాటిల్ ,మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు,ఉపాధ్యక్షులు వడ్డె రాములు, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, యువమోర్చా అధ్యక్షులు పవన్, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు దొడ్ల నాగరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పన్ను బకాయిలను 30లోపు చెల్లించాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**
వాహనాల పన్ను బకాయిలను ఏప్రిల్ 30 లోగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరెడ్డి తెలిపారు. త్రైమాసిక పన్ను బకాయి చెల్లింపు వాహనాలకు ఏప్రిల్ 30 తేదీతో గడువు ముగుస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాల చెల్లింపులు మీ సేవలో గాని ఆన్ లైన్ లో గాని చెల్లించవచ్చని ఆయన అన్నారు, గడువు పూర్తయి పన్ను బకాయి చెల్లించని వాహనాలకు 200 శాతం అపరాధ రుసుము విధించబడుతుందని, పన్ను బకాయి చెల్లించని వాహనాలను మే 1వ తేదీ నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రుసుము చెల్లించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సుమారుగా 5000 వాహనాలకు సుమారుగా రెండు కోట్ల వరకు పన్ను బకాయిలు ఉన్నాయని ఆయన అన్నారు. పన్ను బకాయిలు చెల్లించని వాటిలో ఎక్కువగా ట్రాక్టర్ , ట్రైలర్ లు, భారీ వాహనాలు, మధ్య , చిన్న వాహనాలు, హార్వెస్టర్ ( వ్యవసాయ సంబంధిత) , రింగ్ మౌంటెడ్ వాహనాలు ( బోర్లు వేసే వాహనాలు) , గ్రామపంచాయతీ, మున్సిపల్ వాహనాలు, ప్యాసింజర్ వాహనాలు, స్కూలు బస్సులు , సీసీ (టూరిస్టు) బస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి వాహనాల యజమానులు గడువులోగా పన్ను చెల్లించాలని, ఏదైనా సమాచారం కొరకు ఫోన్ నెంబర్ 9848528441 ను ద్వారా సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.



# రాయలంలో జనసేన టీడీపీ కూటమి ఆద్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం....

## గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం.

## తాగునీరు పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థలపై నిర్లక్ష్యం....





అక్షర విజేత ,భీమవరం:
జనసేన టిడిపి బిజెపికూటమి ఉమ్మడి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పులపర్తి.రామాంజనేయులు (అంజిబాబు) మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ కొటికలపూడి. గోవిందరావు ఆదేశాల మేరకురాయలంలో జనసేన టీడీపీ కూటమి ఆద్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు గ్రామంలోని ప్రతి ఇంటికి సమస్యలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామ అభివృద్ధి అనేది టిడిపి హయాంలోనే జరిగిందిభీమవరం గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనలో జగన్ ప్రభుత్వం విఫలమైందని, గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం వ్యవస్థలపై నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. భీమవరం నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా పదేళ్ల పాలన చేశామని, ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే భీమవరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. రాక్షస అరాచక పాలనతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారని, ఇక ఆ పాలనకి స్వస్తి చెప్పడానికి కూటమి ఏర్పడిందని, కూటమి విజయం తథ్యమని అన్నారు. రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జనసేన టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అంజి బాబును గెలిపించాలని కోరారు కార్యక్రమంలో రాయలం గ్రామ టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు మరియు అభిమానులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

# జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:
అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బన మండల కేంద్రంలో గల ఎస్. సి. కాలనీ, ఎడవెల్లి గ్రామపంచాయతీ లోని అమ్మ ఆదర్శ పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యుదీకరణ, త్రాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు, అదనపు తరగతి గదులు, మరమ్మత్తుల పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో వేసవి సెలవులలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అత్యవసర పనులకు ప్రాధాన్యతనిచ్చి రూపొందించిన కార్యచరణ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కనీస వసతులు పూర్తి స్థాయిలో ఉండే విధంగా పనులను వేగవంతం చేయాలని, పనులను నాణ్యతతో చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల సంబంధిత పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున అన్ని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, నీడ, మూత్రశాలలు ఇతరత్రా సౌకర్యాలతో పాటు ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# రాయలంలో విజయవంతంగా వైఎస్ఆర్సిపి ఆత్మీయ సమావేశం సభ...

**ఈ సభా ప్రాంగణం జన సముదాయాన్ని చూసి మహా జనసముద్రం లా ఉంది**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్....!**

**వేలాది సంఖ్యలో వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు మరియు కార్యకర్తలు....!**







అక్షరవిజేత,భీమవరం:
వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి రాయలం గ్రామంలో జరిగిన సిద్ధం ఆత్మీయ సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ధర్మం, అధర్మం మధ్య జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు వస్తున్నాయని అన్నారు. 2014లో ఇదే కూటమి 650 కి పైగానే హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఒక్క హామీని కూడా అమలు చేయలేదని గుర్తు చేశారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని ప్రజలు దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ భక్త అంజనేయస్వామి ఆలయ భూమి పూజ



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బనా మండలం నక్కలగూడ లో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయానికిసోమవారం భూమి పూజ చేశారు. వేదపండితులు, భాజా భజేంద్రులతో భూమి పూజ నిర్వహించారు కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, మాజీ %ఎజూజూ% బలేశ్వర్ గౌడ్, మాజీ %ూఎఎ% చైర్మెన్ గదావెని మల్లేష్, పార్టీ మండల అధ్యక్షులు లేవుద్యా రమేష్, జెడ్పీటీసీ వేమూర్ల సంతోష్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మోడెమ్ సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీ పేసరు మధునయ్య, టౌన్ ప్రెసిడెంట్ వనమాల మురళి కృష్ణ, గొడిసెల వేంకటేశ్వర గౌడ్, మొడెం చిరంజీవి గౌడ్, అవిడపు గోపి, గొగర్ల రాజేష్, దుర్గం అన్నాజీ, మిట్ట దేవేందర్, గ్రామ ప్రజలు చౌదరి దుర్గ దాస్, రావుజీ, పల్కాజి, బీమేష్, కిరణ్, బాలు, నారాయణ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు .

## అరోరా కాలేజీ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ బి. ఎం సంతోష్



అక్షర విజేత జోగులాప గద్వాల ప్రతినిధి
ఇంటర్మీడియట్ ఫలితాల్లో అరోరా కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు అందుకుగాను జోగులాంబ జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సోమవారం విద్యార్థులను అభినందించారు. ఆరోరా కాలేజీ విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో స్టేట్ సెకండ్ ర్యాంకు, జిల్లా ఫస్ట్ ర్యాంక్ ఉదయ్ కుమార్ 992/1000, అలాగే లక్ష్మి 983/1000, భావన 980/1000, ఇంటర్ సెకండియర్ బైపీసీలో అఖిల 985/1000, భార్గవి 981/1000 సాధించగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో దివ్య సుధ 464/470, మనీషా 455/470, ఉమ శ్రీ 447/470, కృష్ణ లైట్ 447/470, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో వైష్ణవి 422/440 ఉత్తీర్ణతలు సాధించి ఔరా అనిపించారు. ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన ఆరోరా కాలేజీ విద్యార్థులను సోమవారం నోడల్ ఆఫీసర్ హృదయరాజు జిల్లా కేంద్రం కార్యాలయంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోరా కాలేజీ కరస్పాండెంట్ సుమన్, లెక్చరర్లు నరసింహ చారి, శ్రీనివాసులు, మధు బాబు, దానమయ్య లు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ ప్రారంభం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెన మండలం జాతీయ రహదారిపై అంబలి పంపిణీ సోమవారం దేవర వినోద్పూజారి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై నడిచే ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ అంబలి పంపిణీ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు గతంలో కూడా అంబలి పంపిణీ రెబ్బెన మండలంలో వివిధ ప్రాంతాలలో పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుర్గం తిరుపతి రంగయ్య మురళి నానయ్య కమిటీ సభ్యులు ఉన్నారు






## రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం.



అక్షర విజేత:చిగురుమామిడి:

భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమని, నిరుద్యోగ సమస్య తొలగిపోవాలంటే కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భారత రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతోనే సాధ్యమని వివరించారు.మహా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థుల తరపున తాము ప్రచారం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. భారతీయ జనతా పార్టీ దేశంలో మతం పేరిట రాజకీయం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని, దీనిని నిలువరించాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పదేళ్లలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని కోదండరాం గుర్తు చేశారు. చిగురు మామిడికి వచ్చిన సందర్భంగా కోదండరాంకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సమావేశంలో స్వరాజ్ ఇండియా పార్టీ జాతీయ అధ్యక్షులు యోగేంద్ర యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, టీజేఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి మోర గణేష్, టీజేఎస్ నాయకులు నీలవేణి రమేష్, ములుగు సతీష్, కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ నాయకులు కవ్వంపెల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

## గణేశుల వెంకయ్యకి మండల కాంగ్రెస్ పార్టీ నివాళి.



అక్షర విజేత తల్లాడ:

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ గణేషుల రవి తండ్రి గణేషుల వెంకయ్య దశదిన కార్యక్రమం నూతనకల్ గ్రామంలో వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి గణేషుల రవి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు

## బాలింత మృతి.. కుటుంబ సభ్యుల ఆంధోళన



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెలివరీ కోసం వచ్చిన గర్భిణీ దుర్గం శ్వేతా 27 డెలివరి అనంతరం ఆదివారం రాత్రి తల్లి పుట్టిన శిశువు మృతి చెందారు డాక్టర్ నిర్లక్ష్యంతోనే తల్లి కూతురు మృతి చెందారని హాస్పిటల్ ఎదుట కాగజ్ నగర్ ప్రధాన రహదారిపై మృతదేహాలతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు

# ఎన్నికల్లో అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటేయండి

### రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కు వారంటీ లేని హామీలు ఇచ్చింది.

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్






అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మక తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం గద్వాల నియోజకవర్గం లో కె.టి దొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ దర్శించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని కె.టి దొడ్డి మండలములో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్ల తెలంగాణ పాలనల్లో కేసీఆర్ నాయకత్వంలో సాధ్యం కావడం జరిగిందని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి అనేకమైన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని రైతులు జీవనోపాధి కోసం కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా ఉండేదని కెసిఆర్ పాలనలో రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు 24 గంటల కరెంటు సాగునీరు అందించి ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని ఇప్పుడు మళ్లీ 100 రోజుల్లో కరువు ఏర్పడిందని నీళ్లు లేక కరెంటు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు 15000 ఇస్తామని ఇయ్యలేదు సబ్సిడీ 500 రూపాయలు ఇయ్యలేదు,రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇంతవరకు చేయలేదు. కాబట్టి రైతులు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించాలని కోరారు.

ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ

కెసిఆర్ పాలనలో గురుకులాల సంక్షేమం కోసం కేసీఆర్ సహకారంతో కార్యదర్శిగా పనిచేసి పది లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తుని తీర్చిదిద్దడం జరిగిందని నేడు ఆ విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారున్నారు.భవిష్యత్తులో మీ పిల్లలు కూడా ఇదేవిధంగా మంచి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినది అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారం చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి హామీ గ్యారెంటీలను అమలు చేయలేక పోయినదని కేవలం మాటలు తప్ప చేతలు లేని ప్రభుత్వంగా మారిందన్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ప్రలోభాలు పెట్టడం జరిగిందని ప్రభుత్వంలో అధికార పదవిలను ఇస్తామని మాటలు చెప్పడం జరిగిందని వాటిని కాదని కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతుందని కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని కాబట్టి మీరందరూ ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ తరఫున ప్రశ్నించే గొంతుగా నిలబడి గద్వాల నియోజకవర్గంను ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానని విద్యారంగం అభివృద్ధి కొరకు రైతుల అభివృద్ధి కొరకు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రతిరోజు కృషి చేస్తానని తెలిపారు. అందుకోసమే

మే 13వ తేదీన జరగబోయే నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తు పైన ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, సత్యం రెడ్డి, శ్రీధర్ గౌడ్, చక్రధర్ రావు, ఎంపీపీలు మనోరమ్మ, ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జెడ్పిటిసి లు రాజశేఖర్,పద్మ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలి

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడు

### ప్రపంచ విశ్వ గురువు నరేంద్ర మోడీ

### ముచ్చటగా 3వసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

### బిజెపి పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు ఎం రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్ సోమవారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా కేరెల్లి గ్రామంలో ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం రమేష్ మాట్లాడుతూ, చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడని ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని ప్రపంచ విశ్వ గురువు నరేంద్ర మోడీ అని ఆయన ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, డీజే వైఎం జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిల్ గౌడ్ గిరి గౌడ్ గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10 వ తరగతిలో 584 మార్కులు సాధించిన విద్యార్థికి అభినందన కార్యక్రమం...టి.మోహిత శ్రీ...



అక్షరవిజేత,భీమవరం:

గన్నాబత్తుల తులసమ్మ పెదతాత చారిటబుల్ ట్రస్ట్ భీమవరం చైర్మన్ గన్నాబత్తుల శ్రీనివాస్ చేతుల మీదుగా 10 వ తరగతిలో 584 మార్కులు సాధించిన విద్యార్థికి వారి ట్రస్ట్ కార్యాలయంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సంఘ సేవకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ గన్నా బత్తుల వారి కుటుంభం విద్య కే పెద్ద పీట వేశారని,ముఖ్యంగా గన్నాబత్తుల పెద తాత ప్రతిభా వంతుల ఉన్నత విద్యకు వారి యొక్క ట్రస్ట్ నుండి వేలాది మందికి లక్షలాది రూపాయలు అందించారని ,వారి కుటుంబ సభ్యులు యావన్మంది కూడా వారి యొక్క ట్రస్ట్ అనేక మందికి ప్రోత్సహం అందించస్తున్నారని అన్నారు.ట్రస్ట్ నిర్వాహకులు గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, మా ట్రస్ట్ ద్వారా, వ్యక్తి గతం గాని, ప్రతిభా వంతులైన విద్యార్థి నీ విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తానని టి.మోహిత శ్రీ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో భీమవరం బిల్డర్స్ పుప్పాల శేషు, విద్యార్థిని తండ్రి భోగేశ్వర రావు, లయన్స్ క్లబ్ నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు సరిపడె నీడ ఏర్పాటు చేయాలి.

# డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి





అక్షర విజేత గజ్వెల్ :-

ఉపాధి హామీ కూలీలకు సరిపడే విధంగా షెడ్స్ ను ఏర్పాటు చేయాలని సోమవారం నాడు వర్గల్ మండల్ మైలారం గ్రామ ఉపాధి పని ప్రదేశానికి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గల్ మండల్ లో 27 గ్రామ పంచాయతీలలో 6,678 జాబ్ కార్డు కుటుంబాలకు గాను 13,112 కూలీలున్నరన్నారు.ఇందులో క్రియశీలకంగా పనిచేసే జాబ్ కార్డు కుటుంబాలు 4,871 గాను 8,402 కూలీలు క్రియశీలకంగా పనిచేస్తున్నరన్నారు.మైలారంలో జాబ్ కార్డు కుటుంబాలు 238 గాను 470 మంది కూలీలున్నరన్నారు.ఇందులో క్రియశీలకంగా 184 జాబ్ కార్డులుంటే 298 మంది కూలీలు పనిచేసున్నప్పటికి నాలుగు గుంజలు పాతిన నీడ ఎక్కడ కుడా సరిపొదన్నారు.అన్ని గ్రామాలలో కూలీలకు సరిపడ నీడనందించి వేసవి ఎండ నుంచి కొంతమెరకైన ఉపశమనం కలిగించాలన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక చట్టబద్ధమైన పథకం. ఈ పథకం ద్వారా చేపట్టే పనులన్నింటికీ చట్టబద్ధత ఉంది. ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, పని చేసే మహిళలకు ఐదేళ్ల లోపు పిల్లలుంటే వారిని చూసుకునేందుకు ఒక ఆయా, ప్రమాదం జరిగితే ప్రాథమిక చికిత్స చేసేందుకు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఈ పథకం మాస్టర్ సర్క్యులర్ 2022-23లో చాప్టర్ 8.1లో స్పష్టంగా వివరించారు. పనిచేసే సమయంలో ఎవరైనా కూలీలు ప్రమాదానికి గురైతే వారికి వైద్యం చేయించడమే కాకుండా ఆ రోజు కనీసం సగం వేతనం తగ్గకుండా చెల్లించాలని చట్టంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్పించడం, ట్రీట్‌మెంట్, మందులు ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అందిస్తారు. పని ప్రదేశాల్లో కూలీల పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే వారికి వైద్యం చేయించాల్సి ఉంది. బీమా వంటివి మినహాయిస్తే.. గడ్డపార, పార, మట్టిని మోసేందుకు తట్టలు ఈ పథకం ద్వారా అందించాలి. గడ్డపార పదును చేసుకునేందుకు ప్రతి వారం రూ.9లు అలవెన్సును గతంలో ఇచ్చేవారు. ఇప్పుడు కూలీలు తమ సొంత ఖర్చులతోనే పనిముట్లను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో వేసవి వచ్చే సరికి ప్రతి ఏటా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేవారు. మజ్జిగ పంపిణీ చేయలేకపోతే అందుకు అవసరమైన అలవెన్సును వేతనంతో పాటు అందించేవారు.పని ప్రదేశాల్లో చెట్లు కూడా లేని చోట ఎండ వేడిమి నుంచి రక్షణకు షేడ్స్ వేసి గతంలో నీడను కల్పించేవారు. గతంలో సరఫరా చేసిన షేడ్స్ సైతం చిరిగిపోయి ఎక్కడా అందుబాటులో లేకుండా పోయాయి. మెడికల్ ఎయిడ్ కిట్స్ లేకపోవడంతో ఏదైన ప్రమాదాలు జరిగితే హుటాహుటిన స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు వెళ్లే లోపు మరింత అనారోగ్యం పాలవుతున్నారు.కాబట్టి కూలీలకు తగ్గ నీరు,నీడ,మెడికల్ కిట్స్ ను అందించాలని కొరుతున్నాం.

## 138 వ మే డే వాల్ పోస్టర్లు విడుదల ఏఐటియుసి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

బెల్లంపల్లి ఏరియా ఖైరగూడ ఓపెన్ కాస్ట్ సోమవారం రోజు 138 వ మే డే పురస్కరించుకొని గోలేటి బ్రాంచ్ కార్యదర్శి స్ తిరుపతి వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చికాగో అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ప్రాణత్యాగాలతో 8 గంటల పని దినము సాధించిన మేడే వర్ధిల్లాలి అని కోరారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ లేబర్కోడ్లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి నూతన అండర్గ్రౌండ్ బావులు ఏర్పాటు చేయాలి.సింగరేణిలో 2023-24 సంవత్సరపు లాభాలు ప్రకటించి అందులో 35% వాటా కార్మికులకు చెల్లించాలి.70 మి.ట. ప్రొడక్షన్ సాధించిన సింగరేణి ఉద్యోగులకు గోల్డ్ కాయిన్ లేదా గిపు ఇవ్వాలికోలిండియా కార్మికులకు ఇచ్చినట్లు సింగరేణి కార్మికులకు పెర్క్స్ ఇన్కంటాక్స్ కంపెనీయే చెల్లించాలి సింగరేణి కార్మికులకు 250 గజాల స్థలం ఇచ్చి స్వంతఇంటి పథకం అమలు చేయాలి. సింగరేణిలో అర్హులందరికి మెడికల్ అన్ఫిట్ ద్వారా అందరికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలిసింగరేణిలో ఉన్న ఖాళీలన్నీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులతో నింపాలిడిపెండెంట్లకు వయస్సు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచాలి.
సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ జీతాలు చెల్లించాలి.
ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఖైరగూడ ఫిట్ సెక్రెటరీ మారం శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు జూపాక రాజేష్ కే కిరణ్ బాబు మీస చంద్రశేఖర్ డి దివాకర్ సిరి లే షిఫ్ట్ ఇంచార్జ్ పుట్ట అంజయ్య నాయకులు దిలీప్ అన్నం రాజ్ కుమార్ కోటి ఎస్ నరేష్ సుధాకర్ వీరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు...

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్....!



అక్షరవిజేత,భీమవరం:

చంద్రబాబు హామీలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రెండో పట్టణంలోని 33 వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు సిరియాల నాగేశ్వరరావు తన అనుచరులతో సోమవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 కి పైగానే హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. అదే మాదిరిగా ఈ ఎన్నికలలో కూడా చంద్రబాబు ఆయన కూటమి ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రంధి బాలాజీ, రెండవ పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఏ ఎస్ రాజు, అభిరుచి రఘు, ముత్యాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో రౌతు హరిబాబు, వేగేశ్న వెంకట సత్యనారాయణ రాజు, కలిగి విజయ గాంధీ, సన్నాసి మోహనరావు, చీరాల వెంకట సుబ్బారావు, అడపా గణేష్ కుమార్, పట్నాల చిట్టిబాబు, సిహెచ్ బ్రహ్మానందం, పి కళ్యాణ్, టి వెంకటేశ్వరరావు, జి లోకేష్, ఆర్ వి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నంగి బ్రదర్స్ బీజేపీకి రాజీనామా...



అక్షర విజేత: మరికల్/ధన్వాడ:

కాంగ్రెస్ కు ఘర్ వాపసీ ప్రముఖ గల్ఫ్ ఎన్నారై వ్యాపారవేత్త నంగి దేవేందర్ రెడ్డి, లండన్ ఎన్నారై నంగి బాచిరెడ్డి సోదరులు సోమవారం హైదరాబాద్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకు ముందు నంగి సోదరులు బీజేపీకి రాజీనామా చేశారు. వీరు నారాయణ పేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామానికి చెందిన వారు కావడం విశేషం. కాంగ్రెస్ లో చేరిన నంగి దేవేందర్ రెడ్డి, బాచిరెడ్డి లను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా నాయకులు స్వాగతం పలికి అభినందించారు.

# భీమవరం పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం..

### ప్రచారంలో పాల్గొన్న నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి....

### కొర్లపాటి బ్రహ్మానంద రావు నాయుడు.(కే.బీ.ఆర్. నాయుడు)....

### చినమిరం,రాయలం ,కొమరాడ ,అనకోడేరు , ఎల్. వి .ఎన్ పురం, గొల్లవానితిప్ప గూట్లపాడు, పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం....

### విశేష స్పందన తో సాగిన కాంగ్రెస్ ప్రచారం....





అక్షరవిజేత,భీమవరం:

కేంద్రంలో అధికారం చేపట్టబోయేది ఇండియా కూటమి నర్సాపురం నుంచి నా విజయం ఖాయమని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కే.బీ.ఆర్. నాయుడు. అన్నారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపురం పార్లమెంట్ భీమవరం అసెంబ్లీ అభ్యర్థులు కే.బీ.ఆర్. నాయుడు, అంకెం సీతారామ్ ఆదివారము భీమవరం లోని పలు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగు చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్లాలి అన్నారు ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద మహిళకు 8333 వేల రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదని అన్నారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంత ముత్యం విజయకుమార్ పాకెర్ల .బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచార కార్యక్రమం లో దూసుకుపోతున్న బిజెపి..

### డీకే అరుణ గెలిపె లక్ష్యంగా పనిచేయాలి...

### పేట జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్....



అక్షర విజేత,: మరికల్/ధన్వాడ:

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బిజెపి ఎంపీ అభ్యర్థి డి.కె.అరుణ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అధికార ప్రతినిధి, నర్సన్ గౌడ్ , ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి అన్నారు, సోమవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మరియు రాకుండా గ్రామాలలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.అదేవిధంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



అక్షర విజేత సిద్దిపేట
లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు, ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తి కి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపినారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేద డయల్ 100 కాల్ చేయాలని చేసి సూచించారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరిగినది, గ్రామాలలో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన అడ్డుకోవద్దని ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రచారం చేసుకోవచ్చుని మీకు నచ్చిన మెచ్చిన వ్యక్తికి ఓటు వేయండి కానీ ప్రచారాన్ని మాత్రం అడ్డుకోవద్దని అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ సి వి ఐ జి ఐ ఎల్ యాప్.ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మండలంలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి!! ఎంపీపీ కల్లూరి హరికృష్ణ!!




అక్షర విజేత ,శివంపేట.
శివంపేటమండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ సమస్యలను ఎంపీపీ కల్లూరి హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపేటలో రేషన్ డీలర్ సమయపాలన పాటించడం లేదని ఇష్టానుసారంగా సమయంలో సరుకులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్, మండల కోసం సభ్యులు లాయక్ బాయ్ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్, మండలంలోని వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు ,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం కార్పొరేట్ కు కొమ్ముకాస్తున్న బిజెపిని ఓడిద్దాం

**అభివృద్ధిని గాలికి వదిలి అక్షింతల పై దృష్టి సారించిన బీజేపీ..**

**కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తూ నిరుపేదలను నిర్లక్ష్యం చేసే బిజెపిని ఓడిద్దాం**

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని అధిక మెజారిటీతో గెలిపిద్దాం.**

**వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కార్యవర్గ సభ్యులు**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
సిపిఎం నాగర్ కర్నూల్
పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.దేశంలో, రాష్ట్రంలో, నియోజకవర్గస్థాయిలోను అభివృద్ధి పనులను గాలికి వదిలేసిన బిజెపి పార్టీ నేడు అక్షింతలు, రాముడు అంటూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని బిజెపి మాటలు నమ్మవద్దని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన సిపిఎం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రస్థాయి నియోజకవర్గస్థాయిలోనూ కార్పొరేట్ వ్యవస్థను పటిష్టపరుస్తూ నిరుపేదల నడ్డి విరుస్తోందని ఆయన విమర్శించారుకేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నిరుపేదల అకౌంట్ లలో డబ్బులు జమ చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఎన్నో హామీలు ప్రకటించిన నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆయన అన్నారునేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా పార్లమెంటులోనూ తెలంగాణ రాష్ట్ర నుంచి ఎంపీ అభ్యర్థిగా మల్లు రవి ఉంటే ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ఎంపీ కూడా మనమే ఉండటం వల్ల గ్రామస్థాయిలోను నిరాటంకంగా కొనసాగుతుందని ఆయన అన్నారులిమరో 13రోజుల్లో ఎంపీ ఎన్నికలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ 13 రోజులు కష్టపడి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంఎల్ఏ మేఘా రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కార్యవర్గ సభ్యులు వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శ జబ్బార్, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, వనపర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు జిల్లా యువజన క్రీడల అధికారి కే హనుమంతరావు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మే నెల 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కే. హనుమంతరావు తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణ శిబిరాలు, పట్టణ ప్రాంతాలలో 5 శిక్షణ శిబిరాలు వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కేటాయించినట్లు ఆయన తెలిపారు.
వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ %ు% చైర్ పర్సన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి అనుమతితో క్రీడా శిక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోవేసవి శిక్షణ శిభిరాలలో కోచింగ్ నిర్వాహకులకు 4000 రూపాయల గౌరవ వేతనం తో పాటు స్పోర్ట్స్ మెటీరియల్ ని, క్యాంప్స్ ముగిసిన తరువాత సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలలో సీనియర్ ప్లేయర్ లేదా కోచ్ సహకారంతో పే అండ్ ప్లే పద్ధతిలో నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. శిక్షణ శిభిరాలను అండర్ 14, బాల ,బాలికలు ఉపయోగించుకునే విధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఇతర సమాచారం నిమిత్తం 9676638201 సంప్రదించవలసినదిగా ఆయన పేర్కొన్నారు.

## పేదల పట్ల బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో సోమవారం నాడు గత పదిరోజు క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మైలారం బాలయ్య కుటుంబానికి 10000 రూ"బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సహాయం చేస్తూ వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని వారు అన్నారు. ఆర్థిక సహాయం పొందిన వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మౌలాలి,కురుమయ్య,రాజ వర్ధన్ రెడ్డి,దామోదర్ మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన గుత్తా అమిత్ రెడ్డి, గుత్తా జితేందర్ రెడ్డి



అక్షరవిజేత, దేవరకొండ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తా అమిత్ తో పాటు మదర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గుత్తా అమిత్ రెడ్డి, జితేందర్ రెడ్డిలను కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎంతోపాటు కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం... ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు..



అక్షర విజేత:మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం మరికల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ ఈ 100 రోజులలో, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా రానున్న ఈ ఐదు సంవత్సరాలలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ విషయమై వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో ఏడు కు ఏడు స్థానాలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి ఉండడం, వల్ల ఎంపీ స్థానంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ని గెలిపించుకుంటే మన నారాయణ పేట జిల్లా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంచరి హరీష్, వెల్డింగ్ సూరి,రామకృష్ణ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, మమ్మద్, రాఘవేందర్, అల్లా బకాష్, మంగలి రఘు, సీమ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం అందుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం ఏప్రెల్ 30,2024

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు



అక్షర విజేత గజ్వేల్ :-
ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ కు చెందిన కిషన్ రావు, తన సెల్ ఫోన్ నెల రోజుల క్రితం ఎక్కడో పడిపోయిందని ఫిర్యాదు చేయగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %షష.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, ఈరోజు బాధితుడికి ఫోన్ అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా అడిషనల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టి నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నందం గౌడ్, మాజీ సర్పంచ్ నాగం పోచన్న, మాజీ సర్పంచ్ డాక్టర్ లింబాద్రి, డాక్టర్ రాములు, డాక్టర్ రమేష్ మరో 100 మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు సోమవారం మోర్తాడ్ లోని ప్రధానిలయం భవనంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అలాగే మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామానికి చెందిన జిన్నా విజయ్ కుమార్, అచ్చం రాజారత్నం, జిన్నా కాంతయ్య, జిన్నా సుకుమార్, మరికొంతమంది ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభినందనలు తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి భారీ మెజారిటీ తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, జక్కం అశోక్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గిర్మాజీ, మోర్తాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, సీనియర్ నాయకులు తీగల సంతోష్, సుధీర్, గొల్ల రవి, ఎండి నజీర్, ఆటో యూనియన్ అధ్యక్షులు అర్షద్, గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్, రవి, శ్రీధర్ రాకేష్, ఎర్రన్న, గంగాధర్, రాము ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏబివిపి దాడిని ఖండించిన పిడిఎం

అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
వరంగల్ లో ఆదివారం సమూహ సదస్సుపై ఏబీవీపీ దాడిని ఖండించండి, ముద్దాయి లను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. బిజెపి సంస్కృతి, దాడులు చేయటం, ఎదుటి వాళ్ళ భావ ప్రకటన స్వేచ్ఛను హరించడం దానికి మామూలే,ప్రజాస్వామ్యం, లౌకికవాదం బిజెపికిగిట్టని పదాలు, దాని అనుబంధ సంస్థ అయిన ఏబీవీపీ ఇలాంటి దాడులు చేయటం దానికి కొత్త కాదు,లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులకు కూడా అనేక సందర్భాల్లో వీరి దమన కాండకలోనై ఉద్యమించిన చరిత్ర కూడా ఉన్నది, కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత వీరి చర్యలు మరింత ఎక్కువ అయ్యాయి.ఒకప్పుడు



ఉద్యమాల కేంద్రమైన వరంగల్లో అందులో కాకతీయ యూనివర్సిటీలో ఫాసిస్ట్ శక్తులు బరితెగి%శీ%చ్చి బ్యానర్లు చించి, పుస్తకాలు లాక్కొని, దాడులకు పాల్పడటం, తీవ్రమైన చర్యగా భావించాలి, ఈ శక్తులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఇలాంటి చర్యల్ని తీవ్రంగా ఖండించాలని, బిజెపి భావజాలం బిజెపి స్వభావం ప్రజా వ్యతిరేకమని, దీన్ని ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## రాజ్య తండాలో ఘనంగా బోనాల పండగ బోన మెత్తిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డ

అక్షరవిజేత, పాపన్నపేట
పాపన్నపేట మండలం రాజ్యా తండాలో సోమవారం సాయంత్రం గిరిజన మహిళలు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే



పద్మాదేవేందర్ రెడ్డి బోన మెత్తి గిరిజన మహిళలతో కలసి నృత్యం చేశారు.అనంతరం ఊరేగింపు గా తరలి వెళ్ళి సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. రాజ్య, కశ్న, జయరామ్, రుగ్య, సీత్యా తండా లకు చెందిన మహిళలు, గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు తీశారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ శోభ యాత్ర నిర్వహించారు.ఇటీవల నూతనంగా నిర్మించిన సేవాలల్ మహారాజ్, జగదాంభమాత లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. గత మూడు రోజులుగా తండా వాసులు కఠిన దీక్షలతో గడుపుతున్నారు. కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశం, రవీందర్, అనిల్ రెడ్డి, స్థానికులు లోక్య, పీక్య, రాజు, ప్రేమ్,బాబు, టాకిర్య,తది తరులు పాల్గొన్నారు.

## ఇథనల్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన బిజెపి, భారాస పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి...కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి



అక్షర విజేత: మరికల్ /ధన్వాడ:
ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. సోమవారం మరికల్ మండలంలోని కనుమనూరు గ్రామం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గాలి, నీరు, కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చిత్తనూరు ఇత్తనాలు కంపెనీకి అనుమతి ఇచ్చింది ఎవరు?అని ప్రజలు ఆలోచించాలని వారన్నారు, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడిన బిజెపి పార్టీకి దానికి సహకరించిన బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఆపార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ఈ విషయంలో ప్రజా పక్షంలో పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో బిజెపికి, మరియు బిఆర్ఎస్ కు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను ఆదరించాలని వారన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల్లో గెలిచిన ఓడిన మీ గ్రామానికి వచ్చి మీతో కలిసి కంపెనీ రద్దు చేయించడానికి నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర దామోదర్ రెడ్డి, విజయ రెడ్డి, నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వద్ద పని దగ్గర కాంగ్రెస్ ప్రచారం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తడపాకల్, బట్టాపూర్, తొర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి మద్దతు తెలిపి జీవన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారంటీలను అమలుపరచామని ఆగస్టు 15 లోపు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారని తెలిపారు. అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి వరి పంటకు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ ప్రతికూలికి 400 రూపాయలకు పెంచి అందిస్తాం అన్నారు.కూలీలకు గతంలో మాదిరి అన్ని అలవెన్స్ లు కల్పిస్తామని తెలిపారు. ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులను చేస్తామని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన ఉపాధి హామీ కూలీలకువిన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మెదక్ గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయం మండల అధ్యక్షులు రామ్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
మర్కూక్ మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కి మద్దతు తెలుపుతూ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గడపగడపకు కరపత్రాలను పంచుతు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ తొమ్మిది సంవత్సరాలలో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని సేవలు మరువ లేనివని తెలుపుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను విధివిధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా ప్రస్తుత మండల ఉపాధ్యక్షుడు కొమురయ్య,ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, కుంట సత్యం,బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు, శ్రీనివాస్,సినియర్ నాయకులు బోయిని కుమార్ , నర్సింలు,నగేష్, చంద్రం బీజేపీ గ్రామ అధ్యక్షులు ఎర్రయ్య, ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, నాయకులు పుట్ట శ్రీధర్, ,గుర్రాల రాజు, గుర్రాల సత్తయ్య,దర్శనాల శ్రీనివాస్,పుట్ట సత్తయ్య, కానవైన ప్రవీణ్, జి. వీరస్వామి, జి. రమేష్ బీజేపీ సినియర్ నాయకులు వివిధ గ్రామాల భూత అధ్యక్షులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధురాలు బెల్ల లలిత 48వ జయంతి వేడుకలు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ పోరాట యోధురాలు బెల్ల లలిత 48వ జయంతి వేడుకలను మోర్తాడ్ మండల ఫోరం కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆమె పోరాట పూర్తిగా స్ఫూర్తి తీసుకొని ప్రతి ఒక్కరు పాలకుల అక్రమాలపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరాట కమిటీ నాయకులు, బాబురావు, ఎం. గంగాధర్, పలువురు పాల్గొన్నారు.చిత్తనూరు ఇత్తనాలు కంపెనీకి అనుమతి ఇచ్చింది ఎవరు?అని ప్రజలు ఆలోచించాలని వారన్నారు, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడిన బిజెపి పార్టీకి దానికి సహకరించిన బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఆపార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ఈ విషయంలో ప్రజా పక్షంలో పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు.






## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక "తీన్మార్ మల్లన్న"ను భారీ మేజార్టీతో గెలిపించండి.

## పట్టభద్రుల గళాన్ని చట్టసభల్లో వినిపించండి అచ్చునూరి కిషన్‌తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ.



అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లావాజేడు మండలం ధర్మవరం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా స్థానిక గ్రామంలో'ని పట్టభద్రుల'తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్ విచ్చేసి మాట్లాడుతూ

మే 27,న జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నిరుద్యోగుల, పట్టభద్రుల, ప్రజా గొంతుక, మన అభిమాన నాయకుడు తీన్మార్ మల్లన్న'ను భారీ మేజార్టీతో గెలిపించి మన గళాన్ని చట్టసభల్లో వినబడలంటే ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఒక నెల రోజులు మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తే, మిగితా నాలుగు సంవత్సరాలు మీ గొంతుకగా, మీలో ఒక్కడిగా మీ సమస్యల సాధనకై, పట్టభద్రుల అభివృద్ధి'యే ధ్యేయంగా పనిచేస్తాడని హామీ ఇస్తున్నాం. కావున మీరందరూ మల్లన్న గెలుపులో కీలక పాత్ర పోషించాల్సినదిగా ప్రతి ఒక్కరికి మనవి చేసుకుంటున్నాను.

అనంతం పేరూరు ఎస్.ఐ రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా'తో సన్మానించి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మీ వంతు సహకారం కావాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో..బొల్లె రమేష్, మత్యబోయిన ప్రసాద్, గౌరారపు సర్వేశ్వరుని రావు, కర్రి సంతోష్, ఏలేటి రవికుమార్, విక్రమ్, విద్యాసాగర్, దేవా, అశోక్, రాజాబాబు, నాగేశ్వరరావు, బార్గవచారి, జనార్ధన్ రావు, రాము, సంతీష్, వెంకటేష్, శ్రీకాంత్, శివకుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా కలిసి ప్రయాణం చేద్దాం సైకో ప్రభుత్వాన్ని తరిమికొడదాం



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:

సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొర్రా వెంకట అప్పారావు మాజీ మంత్రి,సత్తెనపల్లి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ,గురజాల మాజీ ఎమ్మెల్యే,గురజాల టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో బొర్రా అప్పారావు నామినేషన్ ఉపసంహారణ చేసుకున్నారు.రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణకు ఉపసంహరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్బంగా బొర్ర మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీఏ అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణకు మద్దతుగా నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ సత్తనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సమన్వయకర్తగా పనిచేస్తూ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని, సైకో ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మనమంతా కలిసికట్టుగా ప్రయాణం చేద్దాం, సైకో ప్రభుత్వాన్ని తరిమికొడదామని టిడిపి జనసేన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.



## కెసిఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజి రెడ్డి గోవర్ధన్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : కెసిఆర్ లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని రోడ్లో గల జనార్దన్ గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో లోక్ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. అందులో రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేశారు. కళ్యాణ లక్ష్మి 50వేల నుంచి రూ.1 లక్ష,16 రూపాయలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదనీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకే ఎందుకు ఓటు వేయాలంటే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలను ఆదుకున్నది కెసిఆర్ ప్రభుత్వమే అని అన్నారు. రైతులు పండించిన పంటలు ఎండిపోతున్నాయి, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో గెలిచి అందులో ఫ్రీ బస్సు తప్ప ఇప్పటివరకు ఏది అమలు చేయడం లేదు. మార్పు రావాలి మార్పు రావాలి అంటే నీళ్లు కరెంటు లేక మార్పు తీసుకురావడంపై ప్రజలు మండిపడుతున్నారు. మళ్లీ మార్పు రావాలని ప్రతి గ్రామాల్లో ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారనీ అయన తెలిపారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదనీ కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే అట్ట అడిగిన నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15న చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి మీద ఒట్టు బాసర అమ్మవారి మీద ఒట్టు అని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే డ్రామా చేసి గెలవాలని ఉద్దేశంతో ఇలాంటివి చేస్తున్నారనీ ఆరోపించారు. ప్రజలు ఈ నాలుగు నెలల్లో వచ్చిన మార్పును గమనించి బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం మేయర్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుదాం రవిచందర్, ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో భాగంగాబి ఆర్ యస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన గజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి . రాజమౌళి గుప్తా .



అక్షర విజేత గజ్వేల్:-

బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతు తెలుపుతూ, కరపత్రాలను పంచుతూ,గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఇంటి ఇంటి చేరవేస్తూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోనే ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

భారత దేశంలో లోనీ గజ్వేల్ కి గుర్తింపు తీసుక వచ్చింది ముమ్మాటికీ కెసిఆర్ రేనని అలాంటి కెసిఆర్ ని మన అభివృద్ధికై ప్రశ్నించే గొంతుగా మనందరం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కి మద్దతు తెలిపే నైతిక బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను కోరారు.

కెసిఆర్ గ అన్ని విధాలుగా అలోచించి ఎంతో అనుభవం కలిగిన గౌరవ వెంకట్ రామ్ రెడ్డి ని మన పార్లమెంట్ అభ్యర్థిగా బి ఆర్ యస్ పార్టీ తరుపుననిలబెట్టాడు అని అంతే నమ్మకం తో ఈరోజు వెంకట్ రాంరెడ్డి తన సొంత నిధులతో 100కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి కార్యకర్తల కు , బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్య మరియు ఉచిత వైద్యం అందిస్తానని తెలపడం అభినందనీయం అని అన్నారు.

గెలిచిన తోమిది నెలలోని ఐదు కోట్లతో ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ కట్టి, ఒక రూపాయికే ఎటువంటి ఖర్చు లేకుండా ఫంక్షన్ హాల్ అందించడం వెంకట్ రామ్రెడ్డి గొప్ప మనసుకు నిదర్శనం అని తెలియజేసారు.

ఇవన్నీ విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలు అందరు వాస్తవ విషయాలను గ్రహించి వెంకట్ రామ్ రెడ్డి ని గెలిపించు కోవాలని విన్నపం తెలియజేసారు.

మెదక్ గడ్డ అంటేనే టిఆర్ఎస్ పార్టీ అడ్డ అని ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల స్పందన చూస్తే మెదక్ లో వెంకట్రాంరెడ్డి గెలుపు తథ్యం అని ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు వార్డ్ కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, రహీం, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, తలకొకల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కో ఆప్షన్ ఇస్మాయిల్, షరీఫా ఉమర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, నర్సింగ రావు, తుమ్మ నర్సింలు, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు కరీం, పట్టణ యత్ అధ్యక్షుడు స్వామి చారి, 9 వార్డ్ అధ్యక్షులు మామిడి శంకర్, 8 వ వార్డ్ అధ్యక్షులు పోచయ్య, మహిళలు ఫర్జన, రజియా, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైన ఉచిత విద్యుత్ అందిస్తున్నారా -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి





అక్షర విజేత, నిజామాబాద్ సిటి : బిజేపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైన ఉచిత విద్యుత్ అందిస్తున్నారా అని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆర్మూర్ నియోజక వర్గంలోని అంకాపూర్ లో రైతులతో మాట మంతి నిర్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంలో అంకాపూర్ కు ప్రత్యేకత ఉందని, రైతులు అందరూ రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలుపాలని కోరారు. రాజకీయ పార్టీల ఆలోచన విధానం, పార్టీ అభ్యర్థిని పరిగణలోకి తీసుకొని ఓటు వేయాలనీ కోరారు. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ కు రెండు సార్లు అధికారం అప్పగిస్తే తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చ లేదు. ప్రజలు మార్పు కోరి రాష్ట్రంలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి తో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అయిందని, విద్యుత్ పై ఆధారపడి సాగు చేసే రైతులకు విద్యుత్ భారం కాకుడదని 2004 లో ఉచిత విద్యుత్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. గల్ఫ్ కార్మికుల బోర్డ్ ఏర్పాటు చేస్తామని, బాధిత కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మోడీ 2014 లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం అని చెప్పి, పెట్టుబడి రెట్టింపు చేశారని ఆయన దుయ్యాబట్టారు. రసాయనిక ఎరువులకు రాయితీ ఇవ్వడం సహజం రాయితీ ఇస్తున్నామని చెప్తున్నారని, కానీ పెరిగిన ధరలు చెప్పడం లేదు. యూరియా 50కిలోల సంచి 45 కిలోలకు తగ్గించి మోసం. చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ 2014 లో 105 బ్యారెల్ ఉండగా డీజిల్ 55, పెట్రోల్ 70 ఉంటే, నేడు బ్యారెల్ ధర 70 డాలర్లు ఉంటే పెట్రోల్ 110, డీసెల్ లీటర్ కు 100 కు పెరిగింది. ఆయిల్ కంపెనీలకు 70 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో 2004 లో మద్దతు ధర క్వింటాల్ కు 450 నుండి 2014 లో 1350 కి మూడు రెట్లు పెరిగిందన్నారు. బిజెపి పాలన లో కేవలం 1350 నుండి 2200 వరకు కనీసం రెట్టింపు కూడా చేయలేదు. పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధర కల్పించాలి. చరణ్ సింగ్, స్వామి నాథన్ కు భారత రత్న ఇచ్చి, వారి ఆలోచన విధానం మాత్రం అమలు. చేయడం లేదు. కాంగ్రెస్ 2008 లో రైతులను రుణ విముక్తులను చేయాలని లక్ష మాఫీ చేసినం అని గుర్తు చేశారు. బిజెపి రైతులకు ఋణ మాఫీ చేయడం లేదని, బడా వ్యాపార వేత్తలకు మాత్రం లక్షల కొట్లు మాఫీ చేస్తున్నారని అన్నారు. రైతుల అప్పునకు ప్రభుత్వం పుచి కత్తుగ ఉండి, కొత్త రుణాలు మంజూరు చేస్తాం. బిజెపి ఐదు ఎకరాలకు ఆరు వెలు ఇస్తుంటే కాంగ్రెస్ రు.75 వెలు ఇస్తుంది. పసుపు బోర్డ్ ఐదు రోజుల్లో తెస్తామని చెప్పి, ఐదేళ్లు గడిచినా నేటికీ స్పష్టత లేదన్నారు. తాను చక్కర కర్మాగారం గురించి మాట్లాడని సమావేశం లేదనీ, యూట్యూబ్ చూస్తే తెలుస్తుంది జీవన్ రెడ్డి అన్నారు. చక్కర కర్మాగారం వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ప్రారంభిస్తాం. పసుపు సాగు విస్తీర్ణం తగ్గి, ధర పెరిగింది అని గుర్తు చేశారు. ఉత్తర తెలంగాణ లో 25 ఎకరాల్లో అతిపెద్ద మామిడి మార్కెట్ ఏర్పాటు చేసిన. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పని చేస్తున్న అరవింద్ కోరుట్లలో పోటీ చేయొచ్చు.. నేను నిజామాబాద్ లో పోటీ చెయ్యవద్దా అని నిలదీశారు. జగిత్యాల నీజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఒక భాగం..అని గుర్తు చేశారు. జక్రా న్ పల్లి లో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయాలి. ఆర్మూర్ నుండి అదిలాబాద్ రైల్వే లైన్ ఎందుకు వేయలేదు. తిరుపతి వెళ్లే రైలు కరీంనగర్ నుండి నిజామాబాద్ వరకు ఎందుకు పొడిగించలేదు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారా చెప్పాలి. పదేళ్లు గల్ఫ్ కార్మికుల కు ఒక్క రూపాయి సాయం చేశారా దేశంలో ఎక్కడైనా బీడి కార్మికులకు పెన్షన్ ఇస్తున్నారా అని నిలదీశారు. నాలుగు దశాబ్దాలుగా రైతు నాయకుడిగా, అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నానని, రాజకీయాలకు అతీతంగా అండగా నిల్చి, నిజామాబాద్ ఎంపి గా గెలిపించాలని జీవన్ రెడ్డి కోరారు. పని చేసే నాయకున్ని ప్రజలు గెలిపించాలన్నారు. కాంగ్రెస్ బీజేపీ కి, జీవన్ రెడ్డి కి, అరవింద్ కు వ్యత్యాసం గమనించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచి, ఎంపి గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడెమీ చైర్మన్ త హెర్ బిన్ హాందాని, నియోజక వర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరీ వినయ్ కుమార్ రెడ్డితో కలిసి నిజామాబాద్ పా ర్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అంకాపూర్ గ్రామంలో రైతులతో సమావేశం అయ్యారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం ఎప్రెల్ 30,2024

## వావిలాలకు ఘన నివాళి అర్పించిన మంత్రి అంబటి



అక్షర విజేత,పల్నాడు బ్యూరో: వావిలాల గోపాలకృష్ణ 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మంత్రి అంబటి రాంబాబు,గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయలరాజ నారాయణ,సత్తెనపల్లి ఎఎంసి ఛైర్మన్ పెండేం బాబు రావు. ఈ సందర్భంగా మంత్రి రాంబాబు మాట్లాడుతూ నిష్పక్షపాతం , నిరడంబరత్వం,నిజాయితీతో కూడిన జీవన విధానం వావిలాల గోపాలకృష్ణ కే సాధ్యమైందని, వావిలాల ఆచరించిన విధానాలను అనుసరించడమే ఘన నివాళియని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం... ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు..



అక్షర విజేత:మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం మరికల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ ఈ 100 రోజులలో, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా రానున్న ఈ ఐదు సంవత్సరాలలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ విషయమై వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో ఏడు కు ఏడు స్థానాలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి ఉండడం, వల్ల ఎంపీ స్థానంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ని గెలిపించుకుంటే మన నారాయణ పేట జిల్లా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంచరి హరీష్, వెల్డింగ్ సూరి,రామకృష్ణ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, మమ్మద్, రాఘవేందర్, అల్లా బకాష్, మంగలి రఘు, సీమ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ సామాజిక సమ్మేళనం విజయవంతం చేద్దాం



అక్షర విజేత గజ్వేల్ :- బీజేపీ ఓబీసీ సామాజిక సమ్మేళనం విజయవంతం చేద్దాం అని ఓబీసీ మోర్చ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మ సతీష్,జనరల్ సెక్రెటరీ గర్నేపల్లి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొమ్మ సతీష్, మదన్ రావు,గర్నేపల్లి కృష్ణమూర్తి, మాట్లాడుతూ మే ఒకటిన గజ్వేల్ లో నిర్వహించే ఓబీసీ సామాజిక సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ తోనే దేశం సుభిక్షంగా ఉంటుంది అని రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అత్యధిక మెజార్టీతో గెలవడానికి తోడ్పడాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజల ఆదరణ కరువైందని అన్నారు ఈ కార్యక్రమంలోసిద్ధిపేట జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, జగ దేవపూర్ మండల ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ పోల్ రాజ్ యాదవ్, వేముల వాడ మనోహర్, మర్కుక్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోపాల్, జనరల్ సెక్రెటరీ చినరాజు బాలరాజు, కుకునూర్ పల్లి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాకూరి కుమారస్వామి, నంగి కనకయ్య, గజ్వేల్ పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు దువ్వల రాజు యాదవ్,బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బార్డర్ చెక్ పోస్టును తనిఖీ చేసిన గజ్వేల్ ఎసిపి కె. పురుషోత్తం రెడ్డి

### లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు

### ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### చెక్పోస్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలి

### ఎండలు తీవ్రంగా ఉన్నందున అధికారులు సిబ్బంది తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత గజ్వేల్ :- గజ్వేల్ ఏసిపి కె. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేని నగదు కానీ మద్యం మరియు ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను, మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మూడు షిఫ్టులుగా 24%శ%7 విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలని తెలిపారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు.

## విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 పూర్వపు విద్యార్థుల సమ్మేళన సమావేశం ఆదివారం జరిగింది. 2003, 2004 బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు తాము తాము చేస్తున్న కొందరు ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు, కొందరు వ్యాపారాలు కొనసాగిస్తున్న విషయాలు ఒకరు ఒకరు తెలియజేసుకుందాం. ముందుగా తమ గత అనుభవాలను నెమర వేసుకున్నారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మాజీ ఎంఈఓ, మాజీ సర్పంచ్, ప్రస్తుత రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న నందగిరి సత్యనారాయణ మాట్లాడారు. తాను ఉపాధ్యాయుని స్థాయి నుంచి ప్రధానోపాధ్యాన్నిగా విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఎంఈఓ గా ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేట్ పాఠశాలల్లో సైతం విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్నత స్థాయికి చేరేలా తీర్చిదిద్దెనందుకు కృషిచేశాను అన్నారు. తనకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం ఎంతో సహకరించారని, చేసిన సేవలకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బృందంతో పాటు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు సైతం ఎన్నో సన్మానాలు ఘనంగా నిర్వహించారు అని తెలిపారు. ప్రస్తుతము తాను కష్టపడి తన కూతుర్లను, ఒక కుమారుని అమెరికా, ఉక్రెయిన్ రష్యా, ఆస్ట్రేలియా, ఇండియాలో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా వారిని కృషి చేయడం వల్ల, తమ కూతుళ్లు ప్రస్తుతం అమెరికా, ఆస్ట్రేలియా, ఉక్రెన్, ఇండియాలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ పలువురికి సేవా కార్యక్రమాలు అందజేస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండ తెలంగాణ ,ఏపీ తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు అమెరికాలో 10,000 మందితో నాటో సేవ సంగం ఏర్పాటు చేసి ఎంతోమందికి సేవలందిస్తున్నారని వారు పేర్కొన్నారు. అలాగే పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నవారు సైతం సేవా కార్యక్రమాలు చేపట్టి ఇతరులకు అండగా నిలవాలని ఆయన కోరారు. అమెరికాలో నాట తెలుగు అసోసియేషన్ఏర్పాటు చేయడం, అందులో పదివేల మహిళలకు తన కూతురు నాట తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలుగా నియామకమైందన్నారు. అంతేకాకుండా అక్కడ ఉన్న మన తెలుగు వారికి నాటా తెలుగు అసోసియేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడమే కాకుండా బాధితులకు అండగా నిలుస్తుందన్నారు. తమ తమ తల్లిదండ్రులు తమ పిల్లలను సరైన మార్గంలో నడిపిస్తూ ఉన్నత విద్య అభ్యసించేలా, ఉన్నత స్థాయికి చేరేలా కృషి చేయాలన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన వారు తెలంగాణ ఏపీ లకు చెందిన వారు ఉద్యోగుల కోసం అమెరికా వెళ్లాలనుకునే వారు అమెరికానాట అధ్యక్షురాలు ఉషారాణి చింత అని నెట్ లో గాని, యు ట్యూబ్ లో గాని తెలుసుకోవచ్చన్నారు. అమెరికాలోనాట తెలుగు అసోసియేషన్అధ్యక్షురాలు ఉషారాణి చింత అమెరికా వెళ్లే వారు ఉన్నత విద్య చదివిన వారు యువతి, యువకులు గాని, అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునేవారు నాట తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు చింత ఉషా అని కొడితే పూర్తి సమాచారం లభిస్తుందని, దీంతో మీకు అక్కడ అమెరికాకు వెళ్లేందుకు, ఉద్యోగం తో పాటు గ్రీన్ కార్డు కూడా అన్ని విధాలుగా అందించే విధంగా సేవా కార్యక్రమాలు చేపడుతుందని నందగిరి సత్యనారాయణ తెలిపారు. అవకాశాన్ని ఉన్నత విద్య చదివిన యువతీ యువకులు సభ్యులు చేసుకోవాలన్నారు. ముందుగా అపూర్వ సమ్మేళనం ప్రారంభానికి ముందు శ్రీ సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో మెదక్ బిఆర్ఎస్ పార్టీఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రోడ్ షో!

### ఘన స్వాగతం పలికిన మండలబిఆర్ఎస్ శ్రేణులు!!

### ఎంపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరిన మాజీ రాష్ట్ర మంత్రి హరీష్ రావు!!!



అక్షర విజేత, శివంపేట. ఎమ్మెల్యే సునీత రెడ్డి సారథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అధ్యక్షతన, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త సహకారంతో శివ్వంపేటలో భారీ రోడ్ షో నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ నాలుగున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆయన ఏద్దేవా చేశారు. ఓట్ల కోసం సీఎం దేవుండ్లపై ఓట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి ఒక గుంపు మేస్త్రి.

ఆరు గ్యారంటీల పేరుతో నమ్మించి గద్దెనెక్కిన నయవంచకుడు సీఎం రేవంత్ రెడ్డి ఒక గుంపు మేస్త్రి అని, ఎంపీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని గ్రహించి, ఆరు గ్యారంటీల అమలు చేతకాక కెసిఆర్ పై, నాపై తిట్ల పురాణం అందుకున్నారని ఆయన మండిపడ్డారు.

కరెంట్ సక్కగియ్యక మోటార్లు కాలుతున్నాయ్.

సీఎంగా కెసిఆర్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తే రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో కరెంట్ సక్కగియ్యక రైతుల బోరు మోటార్లు కాలిపోతున్నాయని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అన్నదాతలు పండించిన వడ్లను కొనమంటే 6 కిలోల తరుగు అడుగుతున్నారని ఆయన మండిపడ్డారు. క్వింటాలు వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు 5 వందలు బోనస్ అందిస్తామని చెప్పి రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని ఆయన దుయ్యబట్టారు.

పేదల భూములు గుంజుకున్నోళ్లు కాంగ్రెస్ లోకి పోయింద్రు.

పేదల భూములు గుంజుకున్నోళ్లు, అక్రమ మట్టి అమ్ముకున్నోళ్లు, బియ్యం దందా చేసినోళ్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారని కానీ కడిగిన ముత్యాల్లాంటి, నీకార్సయిన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, వాళ్ళు పోయింది కూడ పార్టీకి శనిపోయినట్లుయిందని, బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇప్పుడు పార్టీ నుండి వెళ్లిన వారు కాళ్ళు మొక్కిన అప్పుడు పార్టీలోకి ఎట్టి పరిస్థితిలో తీసుకోమని, దొంగల భరతం పడతామని ఆయన ఉద్ఘటించారు. శివ్వంపేట చైతన్య గడ్డని, పార్లమెంట్ ఎన్నికలలో వెంకట్రాంరెడ్డిని కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాకులు మోతతో మార్మోగిన శివ్వంపేట మండల కేంద్రం

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రోడ్ షో సందర్భంగా జడ్పీటీసీ మహేష్ గుప్త ఆధ్వర్యంలోని పీఎంజీ యువసేన ఏర్పాటు చేసిన పటాకుల మోతతో మండల కేంద్రమైన శివ్వంపేట హోరెత్తిపోయింది. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బ్యాంకు కూడలి వరకు అడుగడుగునా పటాకులు కాలుస్తూ, డప్పు చప్పుల్లు, బ్యాండు వాయిద్యాల మధ్య కార్యకర్తలు సందడి చేశారు. కళాకారుల ఆటపాటలకు మహిళా కార్యకర్తలు సంతోషంగా డాన్స్ చేస్తూ కారు గుర్తుకు జై కొట్టారు. రోడ్ షోలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

బీఆర్ఎస్ పార్టీ రోడ్ షో లో ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రగౌడ్,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, యువత అధ్యక్షులు పవన్ గుప్త, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామకమిటీ అధ్యక్షులు, నాయకులు ప్రతి గ్రామాలలో నుండి బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.








# గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-
వర్గల్ : అమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలం నెంటూర్ గ్రామానికి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మరియు ప్రతాపరెడ్డి కొట్టాల యాదగిరి హాజరు అయి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి మాట్లాడుతు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో గుళ్ళు దేవాలయాలు అభివృద్ధి చెందినాయి అని శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఎలా నైతే దేవాలయాలు అభివృద్ధి చెందినయో అలనే కెసిఆర్ హయంలో దేవాలయాల నిర్మాణం జరిగింది అని అన్నారు కెసిఆర్ ని అందరు ఆదరించాలి అని కోరారు.

# ఎండ తీవ్రత తట్టుకోక విలవిలలాడుతున్న మూగజీవాలు



అక్షర విజేత వీపనగండ్ల:
వనపర్తి జిల్లా వివిధ మండల కేంద్రాలలో రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుంది. ఎండ తీవ్రత తట్టుకోలేక మూగజీవాలు విలవిలలాడుతూ నీడను వెతుక్కునే పరిస్థితి గొర్ల కాపరులకు ఈ వేసవికాలంలో ఏర్పడింది. రోజురోజుకు 41,43 డిగ్రీల ఎండ వేడి పెరగడంతో మనుషులే కాకుండా మూగజీవాలు కూడా తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఎండ వేడి ఇలాగనే ఉంటే మూగజీవాల పరిస్థితి ఏంటి అని గొర్ల కాపర్లు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఎండ వేడి తీవ్రత వలన మూగజీవాలకు త్రాగునీరు దొరకక ఈత చెట్టు నుండి వస్తున్నటువంటి కల్లును తాగే పరిస్థితి కొన్ని పక్షులకు ఏర్పడిందని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# చైత్ర బహుళ పంచమి తదుపరి షష్టి రోన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన దేవాలయం యొక్క పై కప్పు స్లాబ్ నిర్మాణం!! శ్రీ గురు పీఠం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పిటిసి!!



అక్షర విజేత, శివంపేట.
విశ్వ యోగి విశ్వంజి మహారజ్ అశిస్సులతో శ్రీ శాస్తుల వెంకటేశ్వర శర్మ అద్వర్యంలో జరుగుతున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన దేవాలయం యొక్క పైకప్పు నిర్మాణం చేయబడినది అర్చకులు శ్రీ దేవదత్త శర్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ గురు పీఠం దేవాలయ నిర్మాణంలో ఐదవ మెట్టు అధిరోహిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ శుభసందర్భంలో భక్తులు పూజా కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ గురు పీఠం సభ్యులు, సూర్య కుమార్ గౌడ్, పబ్బ మహేష్ గుప్తా, రాజ్యం బిక్షపతి, సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గారు,సత్యనారాయణ గౌడ్, వెంకట స్వామి, కావటి యాదగిరి, ఆంజనేయులు ఇతర భక్తులు పాలాగొన్నారు.

# ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలు ప్రజలు వివరించాలి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి



అక్షర విజతే, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వివరించాలిని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్మూర్ నియోజక వర్గంలోని ఆలూరు మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆర్మూర్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఇంటింటా తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరించాలని, ముఖ్యంగా మహిలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని, సిలిండర్ 500లకు అందిస్తున్నామని, గల్ఫ్ బోర్డ్ ఏర్పాటుచేసి ఉపాధి కరువై గల్ఫ్ వెళ్లి మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షలు ఆర్థికసాయం అందిస్తామని అన్నారు. గల్ఫ్ పిల్లలకు గురుకులాల్లో విద్యా బోదన సౌకర్యం కలిస్తం. ఋణ మాఫీ చేస్తున్నామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు అందిస్తామని, రేషన్ కార్డు అందిస్తామని అన్నారు. చక్కర కర్మాగారం వచ్చే ఏడాది పునః ప్రారంభిస్తామని, ప్రతి ప్రభుత్వ పథకాన్ని వినయ్ రెడ్డి అర్హులందరికీ పథకాలు అందిస్తారని అన్నారు. రైతులకు ఏ ఆపద ఉన్న నేను అండగా ఉంటానని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్ ఇస్తున్నారా, దీనిపై రైతులు ఎంపి అరవింద్ ను నిలదీయాలన్నారు. ఎరువుల ధరలు రెట్టింపు చేసారని, రాయితీలు కుదింపు చేశారని ఆయన ఆరోపించారు. యూరియా 50కిలోల సంచి 45 కిలోలకు తగ్గించి మోసం చేస్తున్నారని ఆయన దుయ్యాబట్టారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ 2014 లో 105 బ్యారెల్ ఉండగా, డీజిల్ 55, పెట్రోల్ 70 ఉంటే, నేడు బ్యారెల్ ధర 70 డాలర్లు ఉంటే పెట్రోల్ లీటర్ కు రు. 110, డీసెల్ లీటర్ కు 100 కు పెరిగిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడం సాధ్యం కాదు అంటూ చేతులు ఎత్తేసిందన్నారు. బడా వ్యాపారులకు మాత్రం లక్షల కొట్లు మాఫీ చేసిందని అన్నారు. బిజెపి రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ గుత్ప ఎత్తి పోతల పథకంతో సాగు నీరు అందుతుంది అని ప్రజలకు వివరించాలని, కార్యకర్తకు సైనికుల్లా పని చేసి తనను ఎంపిగా గేలిపించాలన్నారు. ఎంపి గా గెలిచినా కవిత, అరవింద్ జిల్లా సమస్యలు పట్టించుకోలేదని, జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలన్నారు. పదేళ్ల నుండి బిజెపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, దేవుడి పేరు చెప్పి, ప్రజలను మభ్యపెట్టీ ఓట్లు అడుగుతున్నారని. బిఆర్ఎస్ అవినీతిని చర్చకు పెట్టాలన్నారు. ఏంపీ గా గెలిచిన తర్వాత డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉపందుకున్న ప్రచారం

**-ప్రచార హెూరు పెంచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు**

**-ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు**

**-గట్టి పోటీని ఎదుర్కొంటున్న ముగ్గురు అభ్యర్థులు-**

**-గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న పార్టీ నేతలు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో ప్రచారం ఉపందుకుంది. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్యనే పోటి నెలకొనగా స్వతంత్ర అభ్యర్థులు నామ మాత్రంగా మిగిలారు. ఈ ప్రధాన పార్టీలు ఆయా గ్రామాల్లో తమ ప్రచారాన్ని ఉద్రితం చేసాయి. పోటాపోటీగా నేతలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ ఎస్ మధ్య పోటీ కొనసాగగా, ఈ ఎన్నికల్లో మాత్రం ముక్కోణపు పోటీ కొనసాగుతోంది. ప్రధాన పార్టీల తరపున రాష్ట్ర, జాతీయ నేతలు ప్రచారాల్లో పాల్గొంటున్నా, ఓటర్లు మాత్రం ఎటువైపు మొగ్గు చూపుతున్నారో అంచనాకు రావడం ఆ పార్టీలకే అంతుపట్టడంలేదు. తమ పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాలే ఎజెండాగా ప్రచారం కొనసాగిస్తున్నారు. సొంతపార్టీ నేతలతో పాటు ఇతర పార్టీ నేతలను కలుపుకుని ఎలాగైనా గెలిచేందుకు మూడు పార్టీల అభ్యర్థులు సర్వశక్తులను ఒడ్డుతున్నారు. మరో రెండు వారల్లో పార్లమెంట్ ఎన్నికలు వస్తునందున పూర్తి స్థాయిలో ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.పార్లమెంట్ పరిధిలో 17.01.573 మంది ఓటర్లు... పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17,01,573 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 8,04568 ఉండగా, మహిళ ఓటర్లు 8.96915 మంది ఉన్నారు. వీరితో పాటు ఇతరు లు 90మంది ఉన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ప్రతిసారి ఎన్నికల్లో 60 నుంచి 70శాతం మధ్యన పోలింగ్ జరుగుతుంది. శాసనసభ ఎన్నికలకు 80 నుంచి ఆపైన 85 శాతం వరకు జరుగుతుండగా పార్లమెంట్కు మా త్రం తక్కువగా పోలింగ్ అవుతుంది. పార్లమెంట్ పరిధిలోని బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ లో బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందగా, బోధన్, నిజామాబాద్ రూరల్ లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. శాసనసభ ఎన్నిక ల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీజేపీకి మొ త్తం 3,65,374 ఓటర్లు పోలయ్యాయి. కాంగ్రెస్ కు4,08,135 ఓట ర్లు పోలవగా, బీఆర్ఎస్కు అత్యదికంగా 117,315 ఓట్లు పోలయ్యాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు నామమాత్రం ఓట్లు వచ్చాయి. పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ తరపున 2013లో మధుయాష్కీ గౌడ్ పోటీ చేయగా ఆయనకు కేవలం 63,240 ఓట్లు మాత్రమే వచ్చాయి. టీఆర్ఎస్ అభ్యర్ది కల్వకుంట్ల కవితకు 4,09,709 ఓట్లు పోలవగా, బీజేపీ అభ్యర్ది ధర్మపురి అర్వింద్ కు 4,80,584 ఓట్లు పోలయ్యాయి. ఆయనే పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో గెలుపొందారు. ఈ పార్లమెంట్ కు అధికార పార్టీ కాంగ్రెస్ తరపున జీవన్ రెడ్డి పోటీ చేస్తుండగా బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ రెండోదఫా పోటీ పడుతున్నారు. ముగ్గురు నేతలకు వివిధ సంఘాల మద్దతులు ఉంది. వీటన్నింటికంటే మించి మూడు పార్టీలకు పార్లమెంట్ పరిధిలో బలమైన ఓటుబ్యాంకు ఉంది.

# హిందువుల ఆస్తులను ముస్లింలకు దొచిపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సుర్యానారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : హిందువుల ఆస్తులను ముస్లింలకు దొచిపెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సుర్యానారాయణ పేర్కొన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా 40వ డివిజన్ గౌతమ్ నగర్ లో మాయవార్ సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన పాల్గొన్నారు. బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో వారికీ వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీగారి నాయకత్వంలో బిజెపికీ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజుల్లో అమలు చేస్తానన్నా 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేసిందని, కాబట్టి ప్రజల్లోకి వెళ్ళడానికి మొఖం లేక, ప్రజలు తిరగబడతారు అని, ప్రజల దృష్టి మరల్చడానికి బిజెపి రిజర్వేషన్లు రద్దు చేస్తదని దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ఇటలీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువు ఆస్తులను ముస్లింలకు దొచిపెట్టాలని చూస్తుందని అన్నారు. బలహీనవర్గాల పైన కాంగ్రెస్ నాయకులు కపట ప్రేమ చూపిస్తున్నారాని, ఆనాడు బడుగు బలహీన వర్గాల నాయకులు భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ గారిని ఓడగొట్టిందే కాంగ్రెస్ అని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేసి, ఎస్సి, ఎస్టీ, బీసి వర్గాలకు రిజర్వేషన్ పెంచుతాం అన్నారు, మతాల మధ్య, మనుషుల మధ్య రిజర్వేషన్ల రద్దు అనే చిచ్చు పెట్టలని కాంగ్రెస్ చూస్తుందని మండిపడ్డారు. దేశాన్ని విచ్చిన్నం చేయడమే కాంగ్రెస్ ఎజెండా అని, కార్మికులు, కర్షకులు, మేధావులు, దేశప్రజలందరు మోదీ వైపు, బిజెపితో ఉన్నారని, ఖచ్చితంగా 400 సీట్లు సాధిస్తామని, అందులో తెలంగాణ నుండి 10 పైగ స్థానాలను నరేంద్రమోధీ బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాయావర్ రాజు, అనిల్, సంజీవ్, రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “నగదును పట్టుకున్న పోలీసులు.”



అక్షర విజేత, కొండ మల్లేపల్లి.
కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రంపోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి నుండి1,20,000నగదును పట్టుకున్నారు. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం వాహనాల తనిఖీ చేస్తుండగా నాగరాజు అనే వ్యక్తి నుండి1,20,000 నగదు ను పట్టుకున్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఆ నగుదును డి. టీ. వో కు పంపినట్లు తెలిపారు.

# బెహర ఆధ్వర్యంలో ఆడారి మాలతి ప్రచారం



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92 వ వార్డు పరిధి నరసింహనగర్, పద్మనాభ నగర్,లెపర్సీ కాలనీలలో వైయస్సార్సీపి నాయకులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి మాలతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, వార్డు పరిధిలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆనంద్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతు కూడగడుతున్న ఎమ్మెల్సీ జంగా



అక్షర విజేత, పల్నాడు బ్యూరో: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ, నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ కోఆర్డినేటర్ జంగా కృష్ణ మూర్తి పిడుగురాళ్ల రూరల్ గ్రామాలు జానపాడు, గుత్తికొండ, జులకల్లు, పందిరిపాలెం, చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం, మంగాపురం క్యాంప్, చెన్నాయ పాలెం, బ్రాహ్మణపల్లి, కామేపల్లి, కారాలపాడు, తుమ్మలచెరువులి, గ్రామాలలో జంగా కృష్ణమూర్తి, నంద్యాల ధనుంజయరెడ్డి ,డాక్టర్ వున్నం మల్లిఖార్జున ముఖ్య అతిథులుగా పాల్గొని,తెలుగుదేశం పార్టీ చేసిన పథకాలను, అభివృద్ధిని వివరించి మన కూటమి నియోజక అభ్యర్థి అయినా యరపతినేని శ్రీనివాసరావు గారిని, ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు యువత అధ్యక్షుని గా మర్లపెల్లి వాసి ఎన్నిక



అక్షరవిజేత, బోథ్ మున్నూరు కాపు యువత స్టేట్ ప్రెసిడెంట్ బండి సంజీవ్ మండలం లోని మర్లపెళ్ళి గ్రామానికి చెందిన తలంపుల రమేష్ పటేల్ ను మండల అధ్యక్షుడు గా నియామక పత్రాన్ని అందజేశారు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత చేయవలసిన పనుల గూర్చి వివరించారు మున్నూరు కాపు రైతుల, హాస్టల్ కోసం, బీ సీ రిజర్వేషన్ పెంపు కోసం పోరాడాలని, హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని వివరించారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

### దేవరకద్ర మున్సిపల్ కమిటీ అధ్యక్షులు ఆది హనుమంత్ రెడ్డి



అక్షర విజేత దేవరకద్ర దేవరకద్ర మండలంలోని గురకొండ, పెద్ద గోప్లాపూర్ మీనిగోనిపల్లి, గుడిబండ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు దేవరకద్ర మున్సిపల్ కమిటీ చైర్మన్ ఆది హనుమంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

# చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తాం

### -జగిత్యాల రొహింగ్యాలకు, పి.ఎఫ్. ఐ.అడ్డా
### కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముస్లింల పక్షపాతి
### -ఫ్యాక్టరీలు పెడతాం గల్ఫ్ బాధితులకు ఉపాధి కల్పిస్తాయి
### బిజెపి ఇందూర్ (నిజామాబాద్) అభ్యర్థి ధర్మపురి అరవింద్





అక్షర విజేత, రాయికల్: రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయగా మాజీ తాజా ఎం.పీ, బిజెపి ఇంధూర్ (నిజామాబాద్) నియోజకవర్గ ఎం.పీ అభ్యర్థి ధర్మపురి అరవింద్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎం.పీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజకీయ సుదీర్ఘ కాలంలో జగిత్యాల నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, రాయికల్ మండలం లో ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల, బస్టాండ్ వంటి సమస్యలు పరిష్కరించలేకపోయారని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కార్నర్ సమావేశంలో తాజా,మాజీ ఎం.పీఇందూర్ (నిజామబాద్) భారతీయ జనతా పార్టీ ఎం.పీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రాన్ని రోహింగ్యాలకి అడ్డాగా చేసినకాంగ్రెస్ నాయకులె, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ముస్లింలకు వంత పాడుతున్నాడని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యూనిఫా మ్ సివిల్ కోడ్, పౌరసత్వ సవరణ చట్టం(సి. ఏ . ఏ.)తదితర బిల్లులకు మద్దతు పలకలేదని జగిత్యాల జిల్లా కేంద్రాన్ని పి. ఎఫ్. ఐ. లాంటి నిషేధిత సంస్థలకు అడ్డకావడానికి ఇలాంటి నాయకులే కారణమని ఆయన ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఎవరైనా ఉంటే ఆయన జీవిత కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలు ఉన్నంతకాలం హిందువులకు దగ్గరగా ఉన్నట్లు నటిస్తూ ఎన్నికలు కాగానే ముస్లింలకు అనుకూలంగా మాట్లాడుతాడని హిందువులకు దేశ సభ్యత్వం అవసరం లేదు కానీ ముస్లింలకు అవసరం ఉందని ఆయన వాక్యాలు హిందూ వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తున్నాడని ఆయన నిరంత నియంతృత్వ పోకడలకు నిదర్శనమని, ఎన్నికలు వచ్చినా ఆయన అభ్యర్థిగా ఉంటారనీ కాంగ్రెస్ పార్టీలో ఏ కార్యకర్తను నాయకుడని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలందరికీ రేషన్ షాపుల ద్వారా కరోనాకాలం నుండి ఇప్పటివరకు వచ్చే 5 సం:లకు కూడా ఉచిత బియ్యాన్ని అందిస్తుందని, ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్లు పేద కుటుంబాలకు ఉచితంగా అందించిన ఘనత భారతీయ జనతా పార్టీ తో ఏర్పడినకేంద్ర ప్రభుత్వానిదేనని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఇల్లు కట్టించామని, గత బి.ఆర్.ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు గృహ నిర్మాణలకు మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఆమోదం తెలుపక పోవడం వలన తెలంగాణలో ఇల్లు లేని నిరుపేదలకు గృహ పథకం ద్వారా ఇండ్లు కట్టించలేకపోయారనీ తెలిపారు. గత ఎన్నికలలో మేముఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తీసుకొచ్చి పసుపు పంట ధర అత్యధిక స్థాయికి తీసుకొచ్చామని వ్యవసాయ సంబంధిత ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని పసుపు, సుగంధ ద్రవ్యాలు, చెరుకు, బియ్యం, తదితర ఉత్పత్తి రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు చేసి గల్ఫ్ వలసలను నివారిస్తామన్నారు. చక్కర ఫ్యాక్టరీలు త్వరలోనే తెలుస్తామని కమిటీలు వేసి చెప్పే ఈ పెద్ద మనిషి జీవన్ రెడ్డి వాటి అంచనా విలువ నిబద్ధత,పారదర్శకతతో తెలిపితే 120 రోజుల్లో చెక్కరఫ్యాక్టరీలు ప్రారంభిస్తామన్నారు, ఈ సవాలు స్వీకరించి మాకు అప్పగించాలనీ సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిలోకి తొంగి చూస్తున్నారని ఆయన చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వారే అంటున్నారని ఎలాగో ఎం.పీ.లు గెలిచే సత్తా పార్టీకి లేకపోవడం తో ఎన్నికల ఫలితాలు రాగానే ఆయన చేరిక ఉంటుందని,అంతర్గత కలహాలతోఆయనను వెళ్లేటట్టు చేస్తారని కాంగ్రెస్ పార్టీ వాళ్లేమాట్లాడుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ఇండియన్ పీపుల్స్ ఫోరం యు. ఏ. ఈ. అధ్యక్షులు జితేందర్ వైద్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి, రైతు ఉద్యమ నాయకుడు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుల వేణు,ఎంపీటీసీమధు, రాయికల్ పట్టణ అధ్యక్షులు ధర్మపురి, భారతీయ జనతా పార్టీ జిల్లా పదాధికారులు,నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## భీం రావ్ బాబా ఆశ్రమంలో తదుపరి ఆధారాలు సేకరణ...



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనా మండలం పాశిగాం గ్రామం శివారులో గల భీం రావు ఆశ్రమ వెనుక వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన శవాన్ని వెలికితీసిన కేసులో బీమ్ రావు చనిపోయిన బాబు యొక్క తండ్రి అయిన సల్వా శ్రీనివాసులు తేదీ 19 .04 .2024 కు రిమాండ్ కు పంపనయినది. ప్రధాన నిందితుడు అయిన భీం రావు బాబాను కోర్ట్ అనుమతి తో తేదీ 28 .04 .2024 రోజున 2 రోజులు పోలీస్ కస్టడీ గురించి ఆసిఫాబాద్ జైలు నుండి తీసుకొని తదుపరి భౌతిక ఆధారాలు తన ఆశ్రమం నుండి స్వాధీనపరుచుకొనుటకు రెబ్బెన %జూం% కు తీసుకవచ్చి విచారించగా తను చెట్ల మూలికలతో వివిధ రకాలైన నూనెలతో పూజ చేసి వైద్యం చేసే వస్తువులు తన ఆశ్రమంలో ఉన్నాయని చెప్పి ఆశ్రమముకు తీసుకొని వెళ్ళినాడు. అక్కడ అతను వైద్యం చేయటానికి పూజ చేయుటకు వాడిన చెట్ల మూలికలు వివిధ రకాలైన నూనెలు ,పట్టిక పొడర్లు, కట్టే చెప్పులు, కుంకుమ, ఎర్ర గుడ్డ వాటిని పంచులు సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగినది. తర్వాత అట్టి నిందితుడని తిరిగి కోర్ట్ లో హాజరుపరిచి ఆసిఫాబాద్ జైల్లో అప్పగించడమైనది.

## 5 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్ళే మిగిలాయి.

**-అడ్రస్,ఆఫీస్ లేని పసుపు బోర్డు ఎక్కడా అరవింద్**

**-రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజేపీ లు హామీల అమలులో విఫలమయ్యాయిట్క**

**-హామీల అమలు కోసం మీ పక్షాన నిలబడి ప్రశ్నించే బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి ని గెలిపించండి**

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలో, మోర్తాడ్ మండలలో బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, లోక్సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి రోజున పలు మండల కేంద్రాల్లో, పలు గ్రామాలలో ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక అలవి కానీ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది కానీ 5 నెలల పాలనలోనే ప్రజలకు కష్టాలు కన్నీళ్లు మిగిలాయని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మాది ప్రజాపాలన ,మార్పు కోసం అంటూనే కరెంట్ కోతల్లో,త్రాగు,సాగు నీరు అందించడంలో,కాలిపోతున్న మోటార్లతో అనేక అంశాలలో కాంగ్రెస్ మార్పులు తీసుకొచ్చింది అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 రోజుల గడువు దాటి 140 రోజులు అయినా ఎందుకు హామీలు అమలు చేయడం లేదని వేముల ప్రశ్నించారు.ఎంపీ ఎన్నికల సమయంలోనే ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఎన్నికలు అయిపోయాక పట్టించుకోరని అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలా రైతన్నలు, ప్రజలు,మహిళలు, యువత ఆలోచించాలని కోరారు.కావున ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని కోరారు. అప్పుడే ఇచ్చిన హామీలు నెరవేర్చలన్న భయం వారికి కలుగుతదని ఎమ్మెల్యే అన్నారు. 5 రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని మాటిచ్చిన అరవింద్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి పసుపు బోర్డు తేలేదు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలో ఆలోచన చేయాలని ప్రశాంత్ రెడ్డి కోరారు. ఇప్పుడేమో పసుపు బోర్డు సాధించానని చెబుతున్న అరవింద్ పసుపు బోర్డు సాధిస్తే ఆఫీస్ మెయిన్ దర్వాజ ఎక్కడ? ఆఫీస్ ఎక్కడ? ఆ ఆఫీస్ లో నీకుర్చీ లేదా నా కుర్చీ చూపిస్తావా అని ప్రశ్నించారు. పసుపు పంట భారీగా సాగు తగ్గడం వల్లనే ధర ఈసారి పెరిగిందని, ఇందులో బీజేపీ ఘనకార్యం ఏమి లేదన్నారు.నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఏ నాడు ఇక్కడ ప్రాంత ప్రజల మంచి చెడుకు రాలేదు. అరవింద్ ఎంపీ గా ఉన్న 5 ఏండ్లలో అభివృద్ధి పనులకు ఏ గ్రామానికి ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ 40 ఏండ్లుగా రాజకీయ జీవితంలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ప్రజల మధ్యనే ఉన్నాడు. ఎప్పుడు ఎవరికి ఎం అవసరం వచ్చిన ముందుంటాడు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా చేసిన అనుభవం కూడా ఉందన్నారు. ఈ ఎంపీ ఎన్నికలు మీ కోసం వచ్చాయి కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి లేకుంటే ప్రజలు తిరస్కరిస్తారు అనే భయం వారిలో కలగాలి. కావున మీ ఓటును బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డికి వేసి నాకు తోడుగా ఆయనను ఇవ్వండి.నిలబడాలంటే ఈ ఎన్నికలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను ఓడించండి. బాజిరెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నేను రాజ్యసభలో బాజిరెడ్డి లోకసభలో తెలంగాణ సమస్యలపై, ఉమ్మడి జిల్లాల సమస్యలపై బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల పక్షాన నిలబడి పార్లమెంట్లో పోరాడుతారని అలాంటి వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజేత
మంగళవారం ఏప్రిల్ 30,2024
హైదరాబాద్






# ధర్మరక్షణ, దేశ భద్రత మోడీ తోనే సాధ్యం
# అధికారంలోకి వస్తే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తాం
# యువ సమ్మేళనంలో ఎంపీ అభ్యర్థి అరవింద్





అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : దేశంలో ధర్మం సుభిక్షంగా ఉండాలన్న, అదేవిధంగా దేశంలోని పౌరులకు సంపూర్ణమైన భద్రత కావాలన్నా అది కేవలం మోడీ పాలన తోనే సాధ్యమని ఎంపీ అరవింద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే తక్షణమే దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువత తాము ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేముందు ఒక్కసారి జైశ్రీరామ్ అంటూ అయోధ్య శ్రీరాముని గుర్తుచేసుకుంటూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ దేశంలో మత కలహాలు అల్లర్లు టెర్రరిస్టుల దాడులు ఇలాంటివే దేశంలో జరిగేవని కానీ ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడ కూడా కలర్లు జరిగిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ పాలనలో భారతదేశంలో ఉగ్రవాదుల దాడులు ఇతర విపత్తులు ఎలాంటివన్నా జరిగితే అగ్రరాజ్యమైన అమెరికా వైపు చూస్తూ సాయం చేయండి అంటూ కాంగ్రెస్ నాయకులు ఇతర దేశ ప్రధానులను రాజులను ప్రాధేయ పడ్డారని, కానీ ప్రధానమంత్రిగా మోడీ అధికారం చేపట్టాక మన దేశం వైపే అమెరికా లాంటి అగ్రదేశాలు సాయం చేయండి అంటూ మనల్ని అడగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన యువతకు గుర్తు చేశారు. మరోసారి దేశంలో ప్రధానమంత్రిగా మోదీ దేశంలో అధికారంలోకి వస్తే యువత అభివృద్ధి కోసం స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని వివరించారు. దేశంలో కాంగ్రెస్ పాలనలో మూడు వందల స్టార్టప్లు ఉంటే.. బీజేపీ పాలనలో వీటి సంఖ్య లక్షకుపైగా ఉందన్నారు. దేశం గ్లోబల్ ర్యాంకింగ్లో మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. యువత స్టార్టప్లు స్థాపించి తాము ఎదగడంతో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పించాలని సూచించారు. అనంతరం యువత ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎంపీ అరవింద్ తో సెల్ఫీ దిగడానికి యువతులు పోటీపడ్డారు. ఈ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా, ఐపీఎఫ్ ప్రతినిధి జితేందర్ వైద్య, బిజెపి సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి, బీజేవైఎం నాయకులు రాజశేఖర్ రెడ్డి, రణదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**-నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బరిలో 29 మంది అభ్యర్థులు**

**-రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**-ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం నాటితో ముగియగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానం నుండి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మొత్తం 42 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని గుర్తు చేశారు. మిగతా 32 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 29 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. స్వతంత్ర అభ్యర్థులు ముత్యం రఘు, పోతు నాగార్జున్, పోతు రవి తమ నామినేషన్లను వాపస్ తీసుకున్నారని తెలిపారు. దీంతో ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీలో అరవింద్ ధర్మపురి (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్), జీవన్ రెడ్డి తాటిపర్తి (కాంగ్రెస్), పుప్పాల లింబాద్రి (బీఎస్పీ), అబ్బగోని అశోక్ గౌడ్ (బహుజన లెఫ్ట్ పార్టీ), అలీ మన్సూర్ (అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), కండెల సుమన్ (ధర్మ సమాజ్ పార్టీ), గుయ్యి సాయి కృష్ణమూర్తి (యుగ తులసి పార్టీ), గోలి నరేష్ (దళిత బహుజన పార్టీ), దేవతి శ్రీనివాస్ (బహుజన ముక్తి పార్టీ), భూక్యా నందు (విద్యార్థులు రాజకీయ పార్టీ), మొగిలి రాజ్ కుమార్ (ఇండియా ప్రజా బంధు పార్టీ), యోగేందర్ గట్ల (అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), ఆరె రాజేందర్ (స్వతంత్ర), కొత్తకొండ శక్తిప్రసాద్ (స్వతంత్ర), కోటగిరి శ్రీనివాస్ (స్వతంత్ర), గంట చరితా రావు (స్వతంత్ర), గోపి చంద్రయ్య (స్వతంత్ర), టుటుకూరు జీవన్ రెడ్డి (స్వతంత్ర), దేశబోయిన లక్ష్మీనారాయణ (స్వతంత్ర), బీబీ.నాయక్ (స్వతంత్ర), పాలమూరు సాయి నిఖిల్ (స్వతంత్ర), ప్రశాంత్ కట్రాజి (స్వతంత్ర), మాలావత్ విఠల్ (స్వతంత్ర), రాగి అనిల్ (స్వతంత్ర), రాపల్లి సత్యనారాయణ (స్వతంత్ర), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర), వేముల విక్రమ్ రెడ్డి (స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర) అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ వివరించారు. కాగా, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో





రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు భేటీ అయ్యారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థుల పేర్లను బట్టి, అధికార తెలుగు భాష వర్ణమాల ప్రకారంగా క్రమ సంఖ్యా, గుర్తులు కేటాయించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియల్లో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీఓ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ తోనే అన్ని గ్రామాల అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

అక్షర విజేత, మోర్తాడ్ : ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో మండల బిజెపి నాయకులతోపాటు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్ఈడి మల్లికార్జున్రెడ్డి ఉమ్మడి జిల్లాల బిజెపి లోక్సభఅభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపుకై మహాజన సంపర్క్ లో భాగంగా ఇంటింటికి ప్రచారం ఆదివారం రోజున నిర్వహించారు. నాగంపేట్ గ్రామంలో 44, వ, 45వ, బూతులలో బిజెపి అభ్యర్థి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇదే మండలంలోని నల్లూరు గ్రామంలో 28 ,29వ బూతులలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డితో పాటు, మండల బిజెపి నాయకులు, బూత్ స్థాయి నాయకులు ప్రచారం ఇంటింటికి నిర్వహించారు. ఏలేటి మల్లికార్జున్రెడ్డి ఆయా గ్రామస్తులతో ,యువకులతో చాయ్ పే చర్చతో పాటు, ప్రధాని మోడీ చేస్తున్న దేశ గ్రామ, అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మోర్తాడ్ మండలంలో ఇంటింటికి బిజెపి ప్రచారం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం, గాండ్లపేట్, సుంకేట్, మోర్తాడ్ దళిత వాడలో, గాండ్ల పెట్ గ్రామాలలో గత వారం రోజులుగా ఆయా గ్రామాల బిజెపి మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులు, మహిళలు, ప్రతిరోజు ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ గెలుపు పై ఇంటింటికి ప్రచారం చేపట్టారు. మోర్తాడ్ దళిత వాడ లో, మహిళలు, బిజెపి నాయకులు, వేరువేరుగా ఆయా భూతుల పరిధిలో ఎంపీ ధర్మపురి అరవింద్ గెలుపుకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. స్వచ్ఛందంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు ఆయా గ్రామాలలో ప్రతిరోజు వారి వారికి సంబంధించిన బూతులలో ఇంటింటికి తిరుగుతూ ప్రధాని మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం జోరుగాసాగిస్తున్నారు. ఈ ప్రచారంలో జె.లక్ష్మీనారాయణ, భోగ దేవేందర్, ముత్యం రెడ్డి, సుంకేట్ ఎంపీటీసీ ప్రసాద్, పాలెం ఖయ్యూం, కుంట శ్రీనివాస్, గాండ్ల పెట్, మోర్తాడ్ ఆయా గ్రామాల బిజెపి బూత్ నాయకులు తదితరులు ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన రెంజర్లశ్యామ్, రెంజర్ల వసంత, గురువారం రోజున కమ్మర్ పెల్లి మండలం నుండి బడపహాడ్ దర్గా వద్దకు వెళు తుండగా మార్గమధ్యంలో డీసీఎం బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సోమవారం సందర్శించి మృత బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన,బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి... ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి....



అక్షర విజేత: మరికల్ /ధన్వాడ:
ఇథనాల్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. సోమవారం మరికల్ మండలంలోని కనుమనూరు గ్రామం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గాలి, నీరు, కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చిత్తనూరు ఇత్తనాలు కంపెనీకి అనుమతి ఇచ్చింది ఎవరు?అని ప్రజలు ఆలోచించాలని వారన్నారు, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడిన బిజెపి పార్టీకి దానికి సహకరించిన బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఆపార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ఈ విషయంలో ప్రజా పక్షంలో పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో బిజెపికి, మరియు బిఆర్ఎస్ కు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను ఆదరించాలని వారన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల్లో గెలిచిన ఓడిన మీ గ్రామానికి వచ్చి మీతో కలిసి కంపెనీ రద్దు చేయించడానికి నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర దామోదర్ రెడ్డి, విజయ రెడ్డి, నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చార్జిషీట్లో వైఎస్ పేరును చేర్చింది జగన్మోహన్ రెడ్డే... ఈ విషయం షర్మిల చెప్పడం కాదు... నాకు కూడా తెలిసిన పచ్చి నిజం....

**తల్లి,తండ్రి, ఇద్దరు చెల్లెళ్లను వంచించిన వాడిని ఇంకా కొంతమంది విశ్వసించడం విడ్డూరం.**

**జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఎన్నుకుంటే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులను దోచుకుంటాడు...**

**ప్రతి ఒక్కరికి ఈ విషయం అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత అక్షరాస్యులదే.**

**సీనియర్ ఐఏఎస్ అధికారికి ఇవ్వాల్సిన టీటీడీ ఈవో పోస్ట్ ను ఐ డి ఏ ఎస్ సర్వీస్ కు చెందిన అధికారికి ఇవ్వడం ఏమిటి?**

**ధర్మారెడ్డి లేకపోతే తిరుమల లో భక్తులు ఇబ్బందులు పడిపోతారని ఆయన పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించినట్లుగా వైకాపా నేతల వింత ప్రచారం**

**ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన ఎన్నికల సంఘం ఎలా అంగీకరిస్తుంది?**

**తిరుమల శ్రీవారిని దర్శించుకునే సామాన్య, పేద భక్తుల సౌకర్యార్థం 300 రూపాయల టికెట్ల కోటా ను**
**పెంచాలని, చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశా....**

**చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే టీటీడీ ప్రక్షాళన అనంతరం, భక్తులకుఈ తీపి కబురు వినిపిస్తారనే ఆశిస్తున్నా**

**కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లను బదిలీ చేయాలి**

**ఎన్నికల నిబంధనల ప్రకారం ఫుల్ అడిషనల్ చార్జ్ తో పనిచేస్తున్న డీజీపీ కొనసాగడానికి వీలు లేదు**

**రాజ ద్రోహంతో పాటు ఈ ప్రభుత్వం పెట్టిన కేసులు కాకుండా, సాక్షి దినపత్రిక రాస్తున్న కేసులన్నీ నాపై గతంలోనే ఉన్నాయి... మరి అప్పుడు జగన్మోహన్ రెడ్డి నాకు టికెట్ ఎలా ఇచ్చారు?**

**నరసాపురం ఎంపీ, ఉండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు...**



అక్షరవిజేత,భీమవరం: చార్జిషీట్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును చేర్చింది ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డేనని నరసాపురం ఎంపీ, ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇది పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి చెబుతున్న మాట కాదని, నాకు కూడా తెలిసిన పచ్చి నిజమని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చార్జి షీట్లో చేర్చకపోతే జైలు నుంచి జగన్మోహన్ రెడ్డి బయటకు రాలేరని తెలుసుకునే , ఆయన పేరును చార్జిషీట్లో చేర్చారని తెలిపారు. తాను జైలు నుంచి బయటకు రావడం కోసమే ఉద్దేశపూర్వకంగా రాజశేఖర్ రెడ్డి పేరును చార్జిషీట్లో చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. సోమవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని వంచించిన జగన్మోహన్ రెడ్డి, మాటకు ముందు దివంగత నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అంటుంటారని, ఆ రాజశేఖర్ రెడ్డి ఆత్మను కూడా ఆయన కొడుకుగా వంచించారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్న సమయంలో ఏదైనా తప్పు జరిగిందంటే, దానికి కారణం జగన్మోహన్ రెడ్డే నని అన్నారు. ప్రభుత్వ నుంచి లబ్ధి పొందిన వారిని భయపెట్టి అడ్డగోలుగా ఆస్తులను కూడబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని చెప్పారు. ఇటువంటి కొడుకు నాకు ఎందుకు పుట్టాడని వైయస్ రాజశేఖర్ రెడ్డి బాధపడే వారని , పదవ తరగతి పరీక్షా పత్రాలను అమ్మినప్పుడే ఇంట్లో నుంచి పంపేసి ఉంటే బాగుండేదని అనేవారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తల్లిని, ఇద్దరు చెల్లెళ్లను వంచించిన ఈ దుష్ట జగన్మోహన్ రెడ్డిని ఇంకా కొంతమంది ఆయన చెప్పే మాయ మాటలను విని నమ్మడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు . కొంతమంది కుల, మరికొంతమంది మత ప్రభావం వల్ల జగన్మోహన్ రెడ్డి ని ఎంపిక చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఎవరైనా సరే... సరైన వ్యక్తిని, సమాజ హితానికి పాల్పడే వ్యక్తి ని ఎంపిక చేసుకోవాలన్న రఘురామ కృష్ణంరాజు, మతాన్ని చూసి కాదని నాయకుడి అభిమాతాన్ని చూసి ఎన్నుకోవాలన్నారు . అంతేకానీ... నువ్వు పూజించే దేవుడు, అతడు పూజించే దేవుడు ఒక్కరే అయినంత మాత్రాన నాయకుడిగా ఎంపిక చేసుకోవడమన్నది కరెక్టు కాదని, అది సరైన ప్రాతిపాదిక ఎంత మాత్రం కాదన్నారు. నాయకుడిని ఎన్నుకునే ముందు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి రానిస్తే ప్రజల ఆస్తులు స్వాహా

ఈ దిక్కుమాలిన జగన్ మోహన్ రెడ్డిని తెలివి తక్కువ తనంతో మళ్ళీ అధికారంలోకి రానిస్తే, ప్రజల ఆస్తులు స్వాహా చేస్తారని రఘురామ కృష్ణంరాజు హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి దరిద్రపు ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం, ఏదైనా భూ సమస్య ఎదురైనా , మూడు నెలల వ్యవధిలో సంబంధిత జిల్లా రెవెన్యూ అధికారిని సంప్రదించాలన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే, కచ్చితంగా ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను సదరు జిల్లా రెవెన్యూ అధికారి తప్పక తిరస్కరిస్తారు. అప్పుడు బాధితులు హైకోర్టును ఆశ్రయించడం మినహా మరొక మార్గం లేదు. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లోని ప్రమాదాన్ని ముందే పసిగట్టిన కొంతమంది న్యాయవాదులు, సామాజిక ధర్మంగా ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేస్తూ, కోర్టును ఆశ్రయించడం జరిగిందని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. న్యాయవాదులపై అబాండాన్ని మోపుతూ, వాళ్లకు భూ వివాదాల కేసు లు లభించవని ఆదాయ మార్గాన్ని కోల్పోతామనే భయంతోనే , ఈ చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని న్యాయస్థానానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విన్నవించి, న్యాయవాదుల నోళ్లు మూయించే ప్రయత్నం చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ దయచేసి ఈ ప్రభుత్వం కుట్రను గమనించాలని, ఈ విషయాన్ని విద్యావంతులు నలుగురికి తెలియజేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఆస్తి ఉంటుందని, ఆ ఆస్తి పత్రాలను ప్రభుత్వం తన వద్ద పెట్టుకోవడం ఏమిటని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. భూముల రీ సర్వే పేరిట, జగన్మోహన్ రెడ్డి ముఖారవింద చిత్రంతో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖపట్నంలో పెద్ద ఎత్తున భూమాఫియా కు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని రఘురామ కృష్ణంరాజు వివరించారు. చట్టాలను చుట్టాలుగా చేసుకొని ఆర్థిక అరాచకానికి జగన్మోహన్ రెడ్డి పాల్పడ్డారన్నారు. ప్రజల ఆస్తి పత్రాలతో పాటు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై కూడా తన ఫోటోలను ముద్రించుకునే పిచ్చి జగన్మోహన్ రెడ్డికి పతాకస్థాయికి చేరుకుందన్నారు. ఇటువంటి పిచ్చి ముదిరిన వ్యక్తులను రాజకీయ చిత్రపటం నుంచి ప్రజలు దూరం చేయాలని రఘురామ కృష్ణంరాజు కోరారు. జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ఈ తలతిక్క చట్టాన్ని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రద్దు చేయనున్నారన్నారు.

ధర్మారెడ్డి లేని తిరుమలను మూసివేస్తానని జగన్మోహన్ రెడ్డి ఏమైనా చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంటారేమో?

తిరుమల తిరుపతి దేవస్థానం ( టీటీడీ ) ఈవోగా ధర్మారెడ్డి లేకపోతే, తిరుమలను మూసివేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమైనా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటారేమోనని రఘు రామ కృష్ణంరాజు ఎద్దేవా చేశారు. ధర్మారెడ్డి ఈవోగా లేకపోతే, తిరుమలకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భగవంతున్ని భక్తులకు దూరం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. శ్రీవాణి పేరిట టికెట్లను పెంచి సామాన్య భక్తులను భగవంతుడిని దర్శించుకోకుండా , అడ్డుకునే ప్రయత్నాన్ని చేశారన్నారు. శ్రీవాణి పేరిట ఒక్కొక్క టికెట్ ధర పదివేల రూపాయలుగా నిర్ణయించారని, ఒక సామాన్య కుటుంబానికి చెందిన ఐదు మంది వ్యక్తులు,మొక్కు కోసం తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే 50వేల రూపాయలను ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వాలని ప్రశ్నించారు. తమ ఆస్తులను అమ్ముకోవాలా? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం టీటీడీ ప్రక్షాళనలో భాగంగా, గతంలో మాదిరిగానే సామాన్య, పేద భక్తులకు అందుబాటులో ఉండే విధంగా 300 రూపాయల దర్శనం టికెట్ల కోటాను పెంచుతూ తీపి కబురును వినిపిస్తారని రఘురామ కృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెదేపా అధినేత, కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఆయన రిటైర్డ్ అయ్యే వరకు పొడిగించిందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన, ఎన్నికల సంఘం ఎలా అంగీకరిస్తుందని ఆయన ప్రశ్నించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి కి ఇవ్వాల్సిన టీటీడీ ఈవో పోస్టును, జగన్మోహన్ రెడ్డి కేంద్ర సర్వీసులకు చెందిన ధర్మారెడ్డికి కట్టబెట్టడం దారుణమన్నారు. ఇండియా డిఫెన్స్ అకౌంట్ సర్వీస్ ( ఐ డి ఏ ఎస్ ) విభాగానికి చెందిన ధర్మారెడ్డికి, జగన్మోహన్ రెడ్డికి మధ్యన ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనకు పూర్తిస్థాయి అదనపు ఈవోగా బాధ్యతలను అప్పగించారన్నారు. ధర్మారెడ్డి తిరుమల లో భక్తులకు సౌకర్యాలు కల్పించే మాట దేవుడెరుగు, ఆయన పూర్తిగా వైకాపా తరపున ఎన్నికల సంఘం అధికారులను దారిలో పెట్టే పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. కేంద్రం పదవీ కాలాన్ని పొడిగిస్తే ఎన్నికల సంఘం అంగీకరించవద్దు

కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి అదనపు అధికారిగా పనిచేస్తున్న వ్యక్తి పదవీ కాలాన్ని పొడిగిస్తే ఎన్నికల సంఘం అంగీకరించవద్దని రఘురామకృష్ణం రాజు కోరారు. ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోకపోతే, ఆ నింద పెను ప్రమాదాన్ని చూపెట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పూర్తిస్థాయి అదనపు హొదాలో పని చేస్తున్న డిజిపి లను బదిలీ చేయడంలో ఎన్నికల సంఘం ఎందుకో ఆలస్యాన్ని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి అదనపు హొదాలో పనిచేస్తున్న అధికారిని నిబంధనల ప్రకారం వెంటనే బదిలీ చేయాలన్నారు. కానీ కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర డిజిపిని బదిలీ చేయకుండా ఉపేక్షించడం వెనుక ఎవరి ప్రభావమైన ఉందా? అంటూ ప్రశ్నించారు. నాకు నరసాపురం పార్లమెంటు స్థానం టికెట్ రాకుండా అడ్డుకున్న వ్యక్తే, ఇంకా ఇన్ఫ్లుయెన్స్ చేస్తున్నారా? అంటూ అనుమానాన్ని వ్యక్తం చేశారు. కొన్ని పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను బదిలీ చేసే అవకాశం లేదంటూ వార్తా కథనాలను రాశాయని , ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు డీజీపీ ని వెంటనే బదిలీ చేయాలని కోరుతూ లేఖ రాసినట్లు రఘురామకృష్ణం రాజు వివరించారు.

నాకు అప్పుడు ఎలా సీటు ఇచ్చావు రా... సన్నాసి?

సాక్షి దినపత్రికలో ఒక నలుగురు వ్యక్తుల గురించి రాస్తూ, అందులో నాపై ఉన్న కేసులను ప్రస్తావించడం జరిగిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోపిన రాజ ద్రోహంతో పాటు, ఇతర కేసులు కాకుండా, గతంలోనూ నాపై ఆ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. మరి అప్పుడు నాకు సీటు ఎలా ఇచ్చావు రా సన్నాసి అని జగన్మోహన్ రెడ్డిని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. ఇలాగే తప్పుడు ప్రచారాన్ని చేస్తే, నేను కూడా ఇంకా ఎక్కువ మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. నీకు యాక్సిడెంట్ జరిగినప్పుడు, నీ తండ్రి ఏమన్నారు... నువ్వు ఎంత పనికిమాలిన పుత్రుడవో, ఇంటలిజెంట్ సుంతా వో ప్రజలకు వివరించాల్సి వస్తుందన్నారు. అయినా సాక్షి దినపత్రికలో కట్టు కథలు రాసుకుంటే, నమ్మడానికి అంత వెర్రి వెధవలు ఎవరూ లేరన్నారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో ఏదో చీఫ్ ట్రిక్కులను ప్లే చేయబోయి బోర్లా పడ్డావు. శివరామరాజును తెలుగుదేశం ముసుగులో ఇండిపెండెంట్ గా బరిలోకి దించాలన్న నీ ఎత్తుగడను ప్రజలు అప్పుడే పసిగట్టారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయ చిత్రపటం నుంచి నిన్ను ప్రజలు బహిష్కరించడం ఖాయమని రఘు రామ కృష్ణంరాజు హెచ్చరించారు.

## వరి నేరుగా విత్తే విధానంతో మంచి లాభాలు

**-ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, సహ పరిశోధన సంచాలకులు డా.ఆర్. ఉమా రెడ్డి**

**-వ్యవసాయంలో వేద సాగు వల్ల పెట్టుబడి ఖర్చు తక్కువ అధిక దిగుబడి ఎక్కువ-మండల**

అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ ) మర్కుక్ గ్రామంలో ఎర్రవల్లి గ్రామంలో వెదసాగు ద్వారా వరి సాగు చేసి మంచి దిగుబడులు సాధించిన రైతుల పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ప్రస్తుతం కూలీల కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నది. రోజురోజుకూ పెట్టుబడులు పెరిగి చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారు. వీటి నీ అధిగమించేందుకు కొందరు రైతులు భిన్నంగా ఆలోచించి వరిసాగులో వెదజల్లే పద్ధతి వైపు మొగ్గుచూపుతున్నారు. కూలీల కొరత అధిగమించడంతో పాటు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించుకుటున్నారు. ఈ పద్ధతిపై మండల వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు అని ఉప సంచాకులు డా.ఆర్. ఉమా రెడ్డి తెలియజేశారు. రైతులు ఈ పద్ధతిలో మరింత దిగుబడి సాధించాలంటే ఎరువుల యాజమాన్యం మరియు నీటి యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. యాసంగిలో వరికి బదులుగా అపరాలు నూనె గింజ పంటలను మరియు కూరగాయలను సాగు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ మార్కుక్ లో దాదాపు 605 ఏకరాలలో వెద జల్లే పద్ధతి ద్వారా సాగు చేసారు అని తెలిజేశారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయి. నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%-%30 కేజీల విత్తనం అవసరం ఉంటుంది. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుంది. నారు మడికి రూ. రెండువేలకు పైగా ఖర్చవుతుంది. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుంది. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుంది. కూలీల ఖర్చు అసలే ఉండదు. ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్ మరియు డా. పల్లవి మాట్లాడుతూ కలుపు యాజమాన్యంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విత్తిన 3 రోజుల లోపు కలుపు మందు చల్లుకోవాలని, ఒకవేళ కలుపు మందు చల్లుకొని ఎడల 20 రోజుల లోపు కలుపు మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దాదాపు 200 ఎకరాలకు ఉచితంగా విత్తనాలను మరియు కలుపు మందులను అందించినందుకు రైతుల తరపున మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి



నూజివీడు సీడ్స్ ప్రతినిధి నరసింహారెడ్డి ని మరియు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక గుంట విస్తీర్ణంలో నిర్వహించిన పంట కోత ప్రయోగం మంచి ఫలితాలను ఇచ్చింది. %చీూ%-9153 పుష్కల్ రకం, డిసెంబర్ 27, 2023న విత్తబడి, 124 రోజుల తర్వాత పండించి, ఎకరాకు 34.2 క్వింటాళ్ల వరకు దిగుబడిని అందించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ , భాను శ్రీ, రైతులు , నూజివీడు కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి , రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.






## తండ్రి కోసం తనయుడు ఎన్నికల ప్రచారం

### హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలి రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

హస్తం గుర్తుకు ఓటు వేసి మా నాన్నను గెలిపించాలని రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం బంటారం మండలంలోని సుల్తానపూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీఎన్నికల ప్రచారం లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ మా నాన్నను మీ ఓటు తో దీవించి పార్లమెంట్ కి పంపిస్తే మీ కొరకు పార్లమెంట్ లో మీ గొంతువై మీకు అండగా ఉంటాడని మా లక్ష్యం ప్రజాసేవే పరమార్ధంగా ఉంటుందని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గడ్డం ప్రసాద్ కుమార్ సూచనల మేరకు మీ ప్రతి కష్టసుఖములలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .అతి త్వరలో కాంగ్రెస్ భరోసా ఇచ్చిన 6 గ్యారంటీలు సహితం నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ రెడ్డి, గిరిధర్ రెడ్డి, యూత్ జనరల్ సెక్రటరీ హరీశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కే సుదర్శన్, నర్సింలు, నరసింహారెడ్డి, అజీమ్, సులేమాన్ మండల మైనార్టీ అధ్యక్షుడు, గౌస్, వెంకటయ్య మండల స్థాయి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో మృతుని నేత్రాలు సేకరణ




అక్షర విజేత గజ్వేల్ :-

నేత్రదానం మహా దానం అని కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఆర్యవైశ్య నాయకుడు గుడాల నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యుల సమ్మతితో మృతుని నేత్రాలు గజ్వేల్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్స్ కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహా దానం అని మృతి చెందిన అనంతరం నేత్రాలు దానం చేయడం వల్ల అందత్వంతో బాధపడే వారికి ఆసర అయిన వారు అవుతారని ఈరోజు మృతుడు గుడాల నారాయణ నేత్రాలు దానం చేయడం అభిందనేయం అని మృతుడు గుడాల నారాయణ కుటుంబ సభ్యులు పలువురికి ఆదర్శం అని నేత్రదానం కోసం లయన్స్ చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గుడాల వెంకటేష్,కిరణ్,చంద్ర శేఖర్,నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు




# మెతుకు సీమ గడ్డ బీఆర్ఎస్ అడ్డ

## ముద్ధాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్:-

కుకునూర్ పల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామా రెడ్డి కి మద్దతు తెలుపుతూ గడపగడపకు కరపత్రాలను పంచుతూ గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న మోసపూరిత విధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన గ్రామ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెప్పల స్వామి ఈ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచారు, గ్రామ ప్రజలందరూ మేమంతా బిఆర్ఎస్ పార్టీ వెంటనే ఉంటామని, కానీ ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న కూడా రైతుల పొలాలకు కానీ ప్రజలకు కానీ సాగునీరు తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు, అబద్ధపు అసత్యపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం




కేవలం ప్రజలకు మాయ మాటలు చెప్పి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు, ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు,కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అదిరములు, సాయి, శ్రీను, స్వామి, సంతు, నవీన్,చందు, శ్రీనివాస్,కరుణాకర్, గణేశ్,అరుణ్, జశ్వత్, శ్రీకాంత్, అరవింద్, సాయిలు, నర్సింలు,గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ

అక్షరవిజేత మంథని ప్రతినిధి :-

బిజెపి దళితులను మోసం చేసిందని, వర్గీకరణ అమలు చేస్తానని మాయ మాటలు చెప్పారని, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కే మా మద్దతు అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ, మంథని కర్ణ కృష్ణ మాదిగలు పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో మాదిగ హక్కుల దండోర నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలకు వర్గీకరణ చేస్తానని మోసం చేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మాదిగలు, మాదిగల ఉపకులాల మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో దళితుల అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, వంశీకృష్ణ తండ్రి వివేక్ వెంకటస్వామి, వంశీకృష్ణ తాత వెంకటస్వామి దళితుల అభివృద్ధి కోసం పాటు పడ్డారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయం అయిందని వారు ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వం పొంతన ఎన్ని ప్రకటన చేస్తుందని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వర్గీకరణ చేస్తామని వారు పేర్కొంటున్నారని, గతంలో 2014 లోనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి చూపుతామని మోసం చేశారని ఎద్దేవా చేశారు. మాదిగలను ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదని, 400 సీట్లు పార్లమెంట్ ఎన్నికల్లో సాధిస్తే రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బిజెపి నాయకులు పేర్కొనడం ఎంతవరకు సమంజసమని తీవ్రంగా మండిపడ్డారు. గడ్డం




వంశీకృష్ణ గెలుపు కొరకై ప్రతి దళిత నాయకులు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిచాక మాదిగల కోసం మాదిగ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి సీటు కేటాయించిన వారికి మద్దతు తెలిపి దళిత హక్కులను సాధించుకుంటామని వారు పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దళితులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్ తో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి నుండి ఇంటింటికి ప్రచారం ప్రారంభం చేస్తామని వారు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి, నాయకులు కాసిపేట సాంబయ్య, రోడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రోడ్డ రాజేశ్వరరావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.

# బిజెవైఎం యువ మోర్చా బిజెపికి వెన్నుముక

### -అబద్ధాల కోరు కాంగ్రెస్ పార్టీకి చరమగీతం
### -రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొడుదాం
### -బిజెపి గెలుపును అడ్డుకోడానికి ప్రయత్నించే పార్టీలకు గుణపాఠం చెబుదాం
### -చేవెళ్ల గడ్డపై కమలం జెండాను ఎగురవేద్దాం
### -బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అబద్దాలకోరు కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడుదామని చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మోడీ సైన్యం అంటే బిజెవైఎం కార్యకర్తలు అని కొనియాడారు. సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొండా బాలకృష్ణారెడ్డి వేడుక వేదికలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి అధ్యక్షతన బిజెపి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది కోకట్ మాధవరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి గణేష్, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కొండా విశ్వజిత్ రెడ్డి, వడ్ల నందు, బిజెపి సీనియర్ నాయకుడు కెపి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి లతో కలిసి బిజెవైఎం యువ మోర్చా సమ్మేళనం ఏర్పాటు చేసిన సమావేశానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూగినియా దేశానికి భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు వెళ్ళినప్పుడు ఆ దేశ అధ్యక్షునితో కరచాలనం చేయడానికి ప్రయత్నిస్తే, అతడు మోదీ కాళ్ళు మొక్కుతానని అన్నాడన్నారు. ఎందుకంటే కరోనా విపత్కర పరిస్థితుల్లో న్యూగినియా దేశ ప్రజలకు నరేంద్రమోదీ ఆపద్బాంధవుడిగా




ఉన్నారని న్యూగినియా దేశ అధ్యక్షుడు గుర్తు చేశారని కొండా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ బాబా వయనాడ్ కు పారిపోయాడని ఘాటుగా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుగా పరిగణించిందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సిఎఎ ను తెచ్చింది 12 జూలై 1948 సంవత్సరంలోనని కొండా గుర్తు చేశారు. అసదుద్దీన్ ఒవైసీ కంటే బిజెపికి ఓట్ల శాతం పెరుగనున్నదన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ 400 సీటట్ ఆయేగానని కొండా ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలను, బాబా సాహెబ్ అంబేడ్కర్ ను కాంగ్రెస్ పార్టీ తన స్వార్థం కోసం నయవంచన చేశారని కొండా ధ్వజమెత్తారు. రిజర్వేషన్లను తీసేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ముస్లింలు, క్రిస్టియన్లు వారి వారి మత విశ్వాసాలకు కాంగ్రెస్ పార్టీ తలొగ్గి పనిచేస్తుందన్నారు. భారతదేశంలో అన్ని కులాలకు సమ న్యాయం చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఝూటాకోర్ కాంగ్రెస్ పార్టీని ఓడించే వరకు ప్రతి బిజెవైఎం యువ కార్యకర్త కృషి చేయాలని విశ్వశ్వర్ రెడ్డి సూచించారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, మదన్ పల్లి మాజీ సర్పంచ్ బండ రాజు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం ఎప్రెల్ 30,2024
హైదరాబాద్

# మేడే ను జయప్రదం చేయండి

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్



అక్షర విజేత గజ్వేల్::-(మార్కుక్ )
ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిపే మేడేను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అన్నారు. ఎర్రవల్లిలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అని అన్నారు. ఆర్టిజన్ లకు ఏపీ ఎస్ ఇ బి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, ఆర్టిజన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్టిజన్లు పరమైన చేయలేదని ఒకే సంస్థలో రెండు సర్వీసు రూల్స్ ఉన్న సంస్థ ఏదైతే ఉందో విద్యుత్ సంస్థలోనే ఉంది అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 23 వేల కుటుంబాలను విద్యుత్ సంస్థలో పర్మినల్ చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సెక్షన్ అధ్యక్షులు నర్సింలు, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## ప్రజా నాయకుడు రంజిత్ రెడ్డి

## నవాబు పేట్ మండల సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నవాబ్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ ముదిరాజ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి, మూలమాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రంజిత్ రెడ్డి ప్రజా నాయకుడని, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునే మనసున్న నాయకుడని తెలియజేశారు. రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పగలు విధి దీపాలు వెలగడం ఏంటి



అక్షర విజేత: మరికల్ /ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో వీధి దీపాలు గత మూడు రోజులుగా పగలు కూడా వెలగడం ప్రజలు చూసి ఆశ్చర్యపోతున్నారు, సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సాధించకుండా పగలు కూడా వీధి దీపాలు వెలగడం ఎంత నిర్లక్ష్యం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ను ఆదా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో ప్రకటనలను ప్రవేశపెడతా ఉన్న,అధికారుల నిర్లక్ష్యం వల్ల మరికల్ మండల కేంద్రంలో అశోక్ నగర్ వీధిలో పగలు కూడా వెలుగుతున్న వీధి దీపాలు కనిపించడం ప్రజలకు ఆశ్చర్యం వేసి కెమెరాలతో క్లిక్ మనిపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగటిపూట విధి దీపాలు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# కూటమిని నమ్మొద్దు. పట్టణాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమే..

## కోటీ లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షలకు పెంచాం...

## పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేశాం...

## ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..






అక్షరవిజేత,భీమవరం:
ఎన్నికలు వచ్చినప్పుడల్లా కూటమి పేరుతో కొంతమంది ఎన్నికలలో పోటీ చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, దయచేసి ప్రజలు కూటమిని, వారిచ్చే హామీలను నమ్మొద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని 20, 18, 19, 16, 3 వార్డులలో ఆయన పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో 39 వార్డులు, ఉండగా, ప్రతి వార్డులో కూడా తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో ప్రతిరోజు ప్రజలకు అందించే కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల వరకు పెంచడం జరిగింది అన్నారు. అంతేకాకుండా 2053 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని అమృత పథకం మూడో విడతలో 48 కోట్ల నిధులను మంజూరు చేయించి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామని, లబ్ధిదారులు గృహాలను కూడా నిర్మించుకుంటున్నారని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్ ను నిర్మించడం జరిగింది అన్నారు. పట్టణంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశామని అన్నారు. మరో ప్రక్క వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేస్తున్నామన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తయిన వెంటనే పాత ఆసుపత్రిని తల్లి బిడ్డల ఆసుపత్రిగా మార్పు చేయడానికి కూడా ప్రతిపాదన చేయడం జరిగింది అన్నారు. ఇలా ప్రతి అభివృద్ధి పనులు తాను చేయడం జరిగిందన్నారు. అయితే పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా చేసిన రామాంజనేయులు అభివృద్ధికి దూరంగా ఉన్నారని, పేపర్ అడ్డం పెట్టుకుని కాలాన్ని వృధా చేశారని వ్యాఖ్యానించారు. కనీసం కరోనా సమయంలో కూడా ఆయనకు ప్రజలు గుర్తుకు రాకపోవడం శోచనీయమని అన్నారు. అటువంటి వ్యక్తి నేడు ఎన్నికల సమయంలో మరోసారి ప్రజల ముందుకి వచ్చి లేనిపోని హామీలను ఇస్తున్నారని, ఆ హామీలను వారు నెరవేర్చరు కాబట్టి ప్రజలు వాటిని నమ్మితే ఆ తర్వాత బాధపడాల్సి వస్తుందని ఆయన సూచించారు. ప్రజలు అభివృద్ధికి , సంక్షేమానికి తిరిగి పట్టం కట్టాలని ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాల ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట బోగయ్య, మెంటే బలరాం, భోగిరెడ్డి హనుమాన్, గోపిశెట్టి సుబ్బారావు, కోడె విజయలక్ష్మి, యుగంధర్, మాదిరెడ్డి శ్రీనివాస్, నందమూరి ఆంజనేయులు, రవిచంద్రశేఖర్, బొబ్బిలి రాము, గుత్తుల భాస్కర్, గంధం సీతారాం, మాదాసు రంగబాబు, షేక్ రబ్బాని తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ భక్త అంజనేయస్వామి ఆలయ భూమి పూజ



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నక్కలగూడ లో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయానికిసోమవారం భూమి పూజ చేశారు వేదపండితులు భాజా భజేంద్రులతో భూమి పూజ నిర్వహించారుకార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు మాజీ ఎంపీపీ బలేశ్వర్ గౌడ్ మాజీ ఏ ఎం సి చైర్మెన్ గదావెని మల్లేష్ పార్టీ మండల అధ్యక్షులు లేవుద్యా రమేష్ జెడ్పీటీసీ వేమూర్ల సంతోష్ సి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మోడెమ్ సుదర్శన్ గౌడ్ ఎంపీటీసీ పేసరు మధునయ్య టౌన్ ప్రెసిడెంట్ వనమాల మురళి కృష్ణ గొడిసెల వేంకటేశ్వర గౌడ్ మొడెం చిరంజీవి గౌడ్ అవిడపు గోపి గొగర్ల రాజేష్ దుర్గం అన్నాజీ మిట్ట దేవేందర్ గ్రామ ప్రజలు చౌదరి దుర్గ దాస్ రావుజీ పల్కాజి బీమేష్ కిరణ్ బాలు నారాయణ రంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ అభ్యున్నతే బిజెపి ప్రధాన లక్ష్యం

## అవినీతిపరుడు రంజిత్ రెడ్డి

## మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## 3వ సారీ నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం

## మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
భారత రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం ఘాటుగా స్పందించారు.సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల స్వాగత్ కన్వెన్షన్ హాల్లో పెద్దింటి నవీన్ కుమార్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్, వడ్ల నందు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఆర్థికాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తారనడం శోచనీయమన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి ఓటమి బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తారనడం శోచనీయమన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం ం పట్టుకోవడంతో లేనిపోని ఆరోపణలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన వెల్లడించారు. వివేకవంతులైన ప్రజలు తమ ఓటును బిజెపికే వేస్తారనే ప్రగాఢ విశ్వాసమే ప్రతిపక్షాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఘాటుగా విమర్శించారు. కోడి గుడ్లు, కోళ్ళదాన, ఆలయ భూముల కుంభకోణంలో నిండా మునిగిన గడ్డం రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదన్నారు. అవినీతి మరక లేని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల గడ్డపై విజయ ధంకా మోగించనున్నారని ఆయన వివరించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రధాని నరేంద్రమోడీ అని మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టబడి ఉందని సభాముఖంగా గుర్తు చఆరోపణలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆయన వెల్లడించారు. వివేకవంతులైన ప్రజలు తమ ఓటును బిజెపికే వేస్తారనే ప్రగాఢ విశ్వాసమే ప్రతిపక్షాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఘాటుగా విమర్శించారు. కోడి గుడ్లు, కోళ్ళదాన, ఆలయ భూముల కుంభకోణంలో నిండా మునిగిన గడ్డం రంజిత్ రెడ్డికి ఓటమి తప్పదన్నారు. అవినీతి మరక లేని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల గడ్డపై విజయ ధంకా మోగించనున్నారని ఆయన వివరించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రధాని నరేంద్రమోడీ అని మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టబడి ఉందని సభాముఖంగా గుర్తు చేశారు. .